ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
మంగళవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 37.8 । కనిష్ఠం 21.5
నిర్మల్
జిల్లా వార్తలు
బుధవారం 5 మార్చి 2025





సదర్మాట్ ప్రాజెక్టు నిర్మాణ పనులు కొనసాగుతున్న దృశ్యం

ప్రాజెక్టుల ఆధునికీకరణకు కొత్త ప్రతిపాదనలు

- రూ.43 కోట్లతో తాజా అంచనాలు
- ఇప్పటికే రూ. 12 కోట్లతో సిరాల ప్రాజెక్టు పనులు
- వేగవంతంగా పనులు
- చివరి దశలో సదర్మాట్ బ్యారేజీ నిర్మాణ పనులు
- చివరి ఆయకట్టుకు సాగునీరు అందించడమే లక్ష్యం
- అదనపు ఆయకట్టు కోసం అధికారుల ప్రయత్నాలు

నిర్మల్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని సాగునీటి రంగానికి మహర్దశ పట్టబోతోంది. అప్పటి ప్రభుత్వం నిధులను ఎప్పటికప్పుడు విడుదల చేయకపోవడంతో చాలా ఏళ్ల నుంచి ప్రాజెక్టులకు మరమ్మతులు చేయలేకపోయారు. దీంతో ప్రాజెక్టుల పరిస్థితి రోజురోజుకు దయనీయంగా మారుతోంది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కడెం ప్రాజెక్టు మరమ్మతుల కోసం దాదాపు రూ. 7 కోట్ల రూపాయల నిధులను విడుదల చేయడంతో మరమ్మతు పనులన్నీ సకాలంలో పూర్తయ్యాయి. దీని కారణంగా మొన్నటి వర్షకాలంలో విజయవంతంగా భారీ వరదను తట్టుకొని దిగువకు నీటిని విడుదల చేయగలిగింది. మిగతా పనుల కోసం కూడా మరో రూ.16 కోట్ల రూపాయలతో అధికారులు ప్రతిపాదనలు రూపొందించారు. దీంతో పాటు గడ్డెన్నవాగు ప్రాజెక్టు మరమ్మతుల కోసం రూ. 18కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు రూపొందించారు. స్వర్ణ ప్రాజెక్టు మరమ్మతుల కోసం రూ. 9 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి పంపారు. ఈ నిధులు మంజూరైతే ఇక మూడు ప్రాజెక్టులకు మరమ్మతు పనులు చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు.

రూ.12 కోట్లతో సిరాల ప్రాజెక్టు పనులు

జిల్లాలోని భైంసా మండలంలో గల సిరాల ప్రాజెక్టు 2023లో భారీ వర్షాల కారణంగా కొట్టుకుపోయిన సంగతి తెలిసిందే. ఇరిగేషన్ అధికారులు రూ.12 కోట్ల రూపాయల ప్రతిపాదనలు పంపగా.. ప్రభుత్వం రూ. 9 కోట్ల రూపాయల నిధులను విడుదల చేసింది. ఇప్పటికే ఈ పనులకు సంబంధించిన టెండర్ ప్రక్రియ పూర్తికావడం, పనులు సైతం మొదలవ్వడంతో మరో ఏడాదిలోగా ఈ ప్రాజెక్టు పునర్ నిర్మాణం పూర్తి కానుంది. అలాగే ఇదే ప్రాజెక్టు పరిధిలోని ఇలేగాం చెరువు మరమ్మతు పనుల కోసం కూడా ప్రభుత్వం కోటి రూపాయలను విడుదల చేసింది. దీంతో ఈ చెరువు మరమ్మతు పనులు కూడా మొదలయ్యాయి. వచ్చే ఏడాదిలోగా పనులన్నీ పూర్తయితే దాదాపు 2వేల ఎకరాలకు సాగునీరు అందే అవకాశముంది.

రెండు నెలల టార్గెట్

కాగా ప్రస్తుత ప్రతిపాదనలకు సంబంధించి నిధులు విడుదల కాగానే ఇరిగేషన్ అధికారులు యుద్ధ ప్రతిపాదకన మరమ్మతు పనులు చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు. రాబోయే వేసవిలోగా పనులన్నింటినీ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంటున్నారు. వర్షకాలం మొదలుకాకముందే పనులు పూర్తయితే ఆ పనులకు సంబంధించి ప్రతిఫలం దక్కుతుందని అధికారులు భావిస్తున్నారు. ఒకవేళ నిధుల విడుదలలో జాప్యం జరగడం, పనుల పూర్తిలో వెనకబడడం జరిగితే నిధులన్నీ మళ్లీ వృథా అయ్యే అవకాశాలుంటాయంటున్నారు. ప్రభుత్వం ఇరిగేషన్ రంగానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తున్న నేపథ్యంలో ఇక్కడి అధికారులు తాజాగా రూపొందించిన ప్రతిపాదనలకు మోక్షం లభించడం ఖాయమన్న ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

చివరిదశలో సదర్మాట్ బ్యారేజీ పనులు

గత ప్రభుత్వం నిధులను సక్రమంగా విడుదల చేయకపోవడంతో సదర్మాట్ బ్యారేజీ నిర్మాణ పనులు నిలిచి పోయాయి. ఎలక్ట్రిఫికేషన్ పనులకు అవసరమయ్యే రూ.18కోట్ల రూపాయలను అప్పటి ప్రభుత్వం విడుదల చేయని కారణంగా పనులు నిలిచిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సదర్మాట్ బ్యారేజీ నిర్మాణ పనులపై ప్రత్యేక దృష్టి సారించింది. ఎలక్ట్రిఫికేషన్ పనుల కోసం అవసరమైన నిధులను విడుదల చేసింది. దీంతో ఈ పనులన్నీ చివరి దశలో ఉన్నాయి. మరో నాలుగైదు నెలల్లో సదర్మాట్ బ్యారేజీ పనులన్నీ పూర్తికానున్నట్లు అధికారులు చెబుతున్నారు. ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తయితే నిర్మల్ జిల్లాలో 13వేల ఎకరాలకు, జగిత్యాల జిల్లాలో 5వేల ఎకరాలకు సాగునీరు అందనుంది. ఈ యేడు జూన్ వరకు నిర్మాణ పనుల పూర్తికి ప్రభుత్వం గడువు విధించింది. గడువులోగా పనులన్నింటివని పూర్తి చేసి ప్రాజెక్టు ఉపయోగ ంలోకి తీసుకు వచ్చేందుకు ఇరిగేషన్ అధికారులు శ్రమిస్తున్నారు.

గడువులోగా పనులు పూర్తి

● సురేందర్ రాథోడ్ (డిప్యూటీ డీఈ, సదర్మాట్)

ఈ విషయమై సదర్మాట్ బ్యారేజీ డిప్యూటీ డీఈ సురేందర్ రాథోడ్‌ను సంప్రదించగా జూన్ వరకు గడువు ఉందని, జూన్‌లోగా సదర్మాట్ బ్యారేజీ పనులు పూర్తి చేస్తామని తెలిపారు. రాబోయే ఖరీఫ్ సీజన్‌లో సదర్మాట్ బ్యారేజీ ఆయకట్టుకు సాగుకు సాగునీరు అందించనున్నట్లు ఆయన వివరించారు.

ప్రాజెక్టు పూర్తయితే పంటలకు నీరు అందుతుంది

● రవీందర్ (రైతు, నల్దుర్తి)

సదర్మాట్ పనులు పూర్తి కావడంతో పంటలకు నీరు అందుతుంది. ఇన్నిరోజులు నీటి కష్టాలతో పంటలు అధికంగా పండేవి కావు. కానీ ఇప్పుడు పనులు పూర్తికావడంతో సులభంగా భూగర్భ జలాలు పెరిగి బోరు బావులలో నీరు ఉండడంతో పంటలు బాగా పండియవచ్చు అని రైతు హర్షం వ్యక్తం చేశారు.

మరమ్మతు పనులు పూర్తయితే భూములు సస్యశ్యామలం

● ఉత్తమ్ జాదవ్ (రైతు, సిరాల)

నాకు ఈ ప్రాజెక్టు కింద మూడు ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. ఒకవేళ ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయినట్లయితే నా మూడు ఎకరాలకు సాగునీరు అంది సస్యశ్యామలమవుతుంది.

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



నిర్మల్ రూరల్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఇంటర్ విద్యాధికారి జాదవ్ పరశురాం తెలిపారు. పరీక్షల కోసం జిల్లాలో 23 కేంద్రాలను కేటాయించినట్లు తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాల మొత్తం విద్యార్థులు 13,133 మంది పరీక్షలు రాస్తున్నట్లు, ఇందులో ప్రథమ సంవత్సరంలో 6,571 మంది, ద్వితీయ సంవత్సరంలో 6,562 మంది విద్యార్థులు రాస్తున్నట్లు తెలిపారు. పరీక్షల సమయంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు ఈసారి హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామన్నారు. ఫోన్ నెంబర్ 9240205555 ఉదయం 8:30 నుంచి రాత్రి 8 గంటల వరకు పని చేస్తుందని తెలిపారు.



భైంసా పరీక్షాకేంద్రంలో హాల్‌టికెట్ నెంబర్లు వేస్తున్న నిర్వాహణాధికారులు

భైంసా, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : రెవెన్యూ డివిజన్ కేంద్రమైన భైంసాలో ఇంటర్ పరీక్షల నిర్వాహణకు అధికారులు ప్రణాళికబద్ధమైన ఏర్పాట్లు చేపట్టారు. బుధవారం నుంచి ప్రారంభమయ్యే ఇంటర్ పరీక్షలకు కోసం ఆయా పరీక్ష కేంద్రాల నిర్వాహణాధికారులు పకడ్బందీ చర్యలు తీసుకున్నారు. . పట్టణ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు, వశిష్ఠ జూనియర్ కళాశాల, రెయిన్‌బో జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. మంగళవారం ఆయా పరీక్షా కేంద్రాల నిర్వాహణాధికారులు ఫర్నిచర్ సమకూర్చడం, గదులు కేటాయింపు, హాల్ టికెట్లనెంబర్లు వేయడంతో పాటు విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా ఏర్పాట్లు చేపట్టారు.

నేటి నుంచి పరీక్షలు షురూ

దిలావర్‌పూర్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం నుంచి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈసారి పరీక్షా కేంద్రం గదుల్లోసీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రం ప్రధాన నిర్వాహకులుగా పి.ఆనందం, డిపార్ట్‌మెంట్ అధికారి డి.నరహరిలను నియమించారు.

లోకేశ్వరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..

లోకేశ్వరం, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : లోకేశ్వరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నేటి నుంచి జరగబోయే ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పరీక్షల చీఫ్ సూపరిండెంట్ కే. గౌతమ్, డిపార్ట్‌మెంటల్ అధికారి బాలనందు తెలిపారు. పరీక్షాకేంద్రాలకు స్మార్ట్‌వాచ్‌లు, మొబైల్‌లను అనుమతించబోమన్నారు.

కుంటాలలో..

కుంటాల, మార్చి, 4 : (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రం కుంటాల స్థానిక ఆదర్శ మాడల్ పాఠశాలలో బుధవారం నుంచి జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చీఫ్ సూపరింటెండెంట్ నవీన్‌కుమార్, డిపార్టుమెంటల్ అధికారి సంతోష్ కుమార్ తెలిపారు.

తానూర్‌లోని జూనియర్ కళాశాలలో ..

తానూర్ , మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రం తానూర్‌లోని జూనియర్ కళశాలలో బుధవారం నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చీఫ్ సూపరింటెండెంట్ ఫణి రాజశేఖర్ తెలిపారు.

శ్రీగిరి క్షేత్రంలో వైభవంగా రథోత్సవం

నిర్మల్ కల్చరల్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్‌లోని శ్రీగిరి క్షేత్రంలో మంగళవారం వైభవంగా రథోత్సవం, కావడి మహోత్సవాన్ని నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. మహాహారతి తరువాత అన్న వితరణ గావించారు. గురుస్వామి శనిగారపు చిన్నయ్య ఆలయ విశిష్టత తెలియజేశారు. గురుమాత రాజేశ్వరి దేవి, వీరనారాయణ, శంకర్, సి.పోశెట్టి, పూదరి రంజిత్, రమేష్, దినేష్, తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్రవాహనం నుంచి పడిపోయిన వ్యక్తికి సీపీఆర్ చేసి కాపాడిన డాక్టర్

నిర్మల్ రూరల్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని శివాజీచౌక్‌లో సోమవారం రాత్రి ద్విచక్ర వాహనం పై నుంచి రాకేష్ అనే వ్యక్తి క్రింద పడిపోగా అదే సమయంలో అటుగా వెళ్తున్న డాక్టర్ వేణు గోపాలకృష్ణ సీపీఆర్ చేసి ఆ వ్యక్తిని కాపాడారు. అనంతరం 108 అంబులెన్స్‌కి ఫోన్ చేసి వెంటనే పడిపోయిన వ్యక్తిని అంబులెన్స్‌లో తానే స్వయంగా తీసుకెళ్లి చికిత్స చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వేణు గోపాలకృష్ణకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ట్రిపుల్ ఐటీ అధ్యాపకురాలికి డాక్టరేట్



డాక్టరేట్ పొందిన అధ్యాపకురాలిని అభినందిస్తున్న వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ గోవర్ధన్

బాసర, మార్చి 4 : (ఆంధ్రజ్యోతి) : బాసర ఆర్జీయూకేటీ ట్రిపుల్ ఐటీ ఈసీఈ శాఖలో అధ్యాపకురాలిగా పనిచేస్తున్న పద్మశ్రీకి డాక్టరేట్ అవార్డును ఉస్మానియా యూనివర్సిటీ ప్రదానం చేసింది. ఈ సందర్భంగా ట్రిపుల్ ఐటీ వైస్ చాన్సలర్ గోవర్ధన్‌ను మంగళవారం కలిసిన పద్మశ్రీకి వైస్ చాన్సలర్ అభినందనలు తెలిపారు. ఈ యూనివర్సిటీలో చాలా మంది డాక్టరేట్ అవార్డులు పొందారని, పరిశోధన రంగంలో నాణ్యమైన విద్యను అందించడంలో వీరి పాత్ర ఎంతో కీలకమని కొనియాడారు.

ఆకట్టుకున్న సైన్స్ ఫేర్



ఖానాపూర్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని అంగడిబజార్‌లో గల ఏసీఈ ఇంగ్లీష్ మీడియంలో మంగళవారం నిర్వహించిన సైన్స్ పెయిర్ ఆకట్టుకుంది. సైన్స్ ఫెయిర్ సందర్భంగా విద్యార్థులు పలు పరిశోధనాత్మక ప్రయోగాలు చేసి ప్రదర్శించిన తీరు పలువురిని కట్టిపడేసింది. ఈ పరిశోధనాత్మక ప్రయోగాలలో వాటర్ సైకిల్, ఎలక్ట్రిసిటీ సర్కులేషన్, అగ్రికల్చర్ ఓల్డ్ ఫార్మేషన్, న్యూ ఫార్మేషన్, డే అండ్ నైట్ సోలార్ సిస్టం లాంటి 35 రకాల ప్రదర్శనలను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ అద్భుత ప్రదర్శనలు చేసిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ కుతుబుద్దీన్, ప్రిన్సిపాల్ శ్రీకాంత్, కిషోర్, ఉపాధ్యాయులు అభినందించారు.

ఈవీఎం గోదాంను పరిశీలించిన కలెక్టర్



ఈవీఎంల గోదాంను పరిశీలిస్తున్న కలెక్టర్

నిర్మల్ అర్బన్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కలెక్టరేట్ కార్యాలయం సమీపంలోని ఈవీఎం గోదాంను మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఈవీఎం గోదాం వద్ద భద్రత సిబ్బంది నిరంతరం గస్తీ నిర్వహించాలని సూచించారు. షిఫ్టుల వారీగా భద్రతను పర్యవేక్షించాలని, సీసీ కెమెరాలు నిరంతరం పని చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్లు, ఇతర సామాగ్రికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా గోడౌన్‌లో పూర్తి స్థాయిలో భద్రత కల్పించాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, భద్రత సిబ్బంది, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల పోస్టర్ ఆవిష్కరణ

తెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు సంబంధించిన పోస్టర్లను మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో కలెక్టర్ అభిలాష అభినవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... హైదరాబాద్‌లో నిర్వహించనున్న మహిళా దినోత్సవ వేడుకలకు జిల్లా నుంచి మహిళా అధికారులు, ఉద్యోగులు పాల్గొనాలని కోరారు. టీజీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పీజీరెడ్డి మాట్లాడుతూ... టీజీవో కేంద్ర సంఘం మహిళా విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 6వ తేదీ నుంచి 8వ తేదీ వరకు హైదరాబాద్‌లోని ప్రభుత్వ వ్యాయామ ఉపాధ్యాయ కళాశాల, దోమలగూడలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకలకు రాష్ట్ర మహిళా మంత్రులు కొండా సురేఖ, సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిలు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని తెలిపారు. జిల్లా నుండి అధిక సంఖ్యలో మహిళా ఉద్యోగులు, అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా కార్యదర్శి ధాత్రిక రమేష్, అసోసియేట్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, జిల్లా మహిళా విభాగ బాధ్యులు గోదావరి, డాక్టర్లు రాణి, కరుణశ్రీ, దేవొల్ల లత, ఉపాధ్యక్షులు శంకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రవి కుమార్, పబ్లిసిటీ సెక్రటరీ విష్ణువర్ధన్, ఆఫీస్ సెక్రటరీ క్రాంతి కుమార్, కార్యవర్గ సభ్యులు కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై మహిళలకు అవగాహన కల్పిస్తాం : ఎస్పీ



ఎస్పీ జానకి షర్మిల

నిర్మల్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సైబర్ జాగృత దినంగా పాటించి మహిళలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తామని జిల్లా ఎస్పీ జానకి షర్మిల పేర్కొన్నారు. మంగళవారం జిల్లా ఎస్పీ మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. జాబ్ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్, సైబర్ స్లేవరీ, సైబర్ స్టాకింగ్, తదితర మోసాలపై మహిళలను చైతన్యవంతులను చేస్తామన్నారు. సైబర్ నేరగాళ్లు వర్క్ ఫ్రం హోమ్ పేరిట భారీ వేతనాలు చెల్లిస్తామంటూ మోసాలకు పాల్పడుతున్నారన్నారు. పార్ట్‌టైం జాబ్‌ల పేరిట గృహిణిలను మోసం చేస్తున్నారన్నారు. పాన్ కార్డు, ఆధార్‌కార్డు వివరాలను ఎవరికి చెప్పవద్దన్నారు. వాట్సాప్, ఫేస్ బుక్ ఖాతాల ఐడీ నెంబర్లను కూడా ఎవరికి ఇవ్వవద్దన్నారు. విదేశాలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామంటూ సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలను మహిళలు నమ్మవద్దన్నారు. విజిటింగ్, టూర్ వీసాలపై కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. బాధితులు 1930 సైబర్ హెల్ప్ లైన్ నెంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. మీడియా సమావేశంలో సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ ఎంపీ రమణరావు, ఆర్ఎఐ రవికుమార్ పాల్గొన్నారు.

ఎస్ఎస్‌సీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహిస్తాం

● జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు



విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు

సోన్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కడ్తాల్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాధికారి రామారావు సందర్శించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాలను సందర్శించి నేరుగా 10వ తరగతి విద్యార్థుల తరగతి గదిలోకి వెళ్లారు. ఇంగ్లీషు తరగతులను పరిశీలించారు. విద్యార్థులందరూ పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరు కావాలని, గైర్హాజరులో ఉండకూడదని సూచించారు. ఈసారి పదో తరగతి పరీక్షల్లో మాస్ కాపీయింగ్ ఉండదన్నారు. విద్యార్థులు అన్ని విషయాలను చక్కగా కష్టపడి చదవాలని, ప్రశాంతంగా పరీక్షలు రాయాలని విద్యార్థులని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్, జిల్లా ఉమ్మడి పరీక్షల సహాయ కార్యదర్శి భానుమూర్తి, ఆంగ్ల ఉపాధ్యాయురాలు శైలజ, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలలకు లాప్‌టాప్‌ల పంపిణీ

నిర్మల్ కల్చరల్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని 17 పాఠశాలలకు మంగళవారం డీఈవో రామారావు లాప్‌టాప్‌లను ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. పీఎంశ్రీ పాఠశాలలకు అటల్ టింకరింగ్ ల్యాబ్ ద్వారా లాప్‌టాప్‌లు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ... జిల్లాలోని 20 విద్యాలయాల్లో 17 పాఠశాలలకు అటల్ టింకరింగ్ ల్యాబ్ లాప్‌టాప్‌లు మంజూరు చేసిందన్నారు. 65 ఇంచుల ఐఎఫ్‌పీలు, ట్యాబ్‌లు, ఇతర పరికరాలు అందజేస్తామన్నారు. ప్రస్తుతం లాప్‌టాప్‌లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు వాటిని జాగ్రత్తగా భద్రపరిచి వినియోగించాలని సూచించారు. ప్రధానోపాధ్యా యులు, కాంప్లెక్స్ ఉపాధ్యాయులు, మామడ ఎంఈవో రమణారెడ్డి, సూపరిం టెండెంట్ వెంకటరమణ, శ్రావణి, సమన్వయకర్తలు ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ల కేటాయింపు శాస్త్రీయంగా చేపట్టాలి

● ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ మాదిగ



భైంసా, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ నివేదికలోని లోపాలను సవరించి అన్ని కులాలకు న్యాయం జరిగేలా రిజర్వేషన్ల కేటాయింపులు శాస్త్రీయంగా చేపట్టాలని ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ మాదిగ డిమాండ్ చేశారు. మంగళవారం భైంసాలో ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పీ ప్రతినిధులతో భేటీ, విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో నియమింపబడిన జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలోని ఏక సభ్య కమిషన్ సమర్పించిన నివేదిక లోపభూయిష్టంగా ఉందని ఆరోపించారు. ఇప్పటికైనా లోపాలను, పొరపాట్లను సవరించి అన్ని కులాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత విషయంలో తగు రీతిలో స్పందించిన పక్షంలో మందకృష్ణ మాదిగ ఆదేశాలకు అనుగుణంగా భవిష్యత్ పోరాటానికి సిద్ధమవుతామని వెల్లడించారు.

● 7న భైంసాకు మందకృష్ణ మాదిగ రాక

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమోదించిన ఎస్సీ వర్గీకరణ నివేదికల్లోని లోపాలను సవరించి అన్నికులాలకు న్యాయం చేయాలనే డిమాండ్‌తో ఈనెల 7న భైంసాలో మహా డప్పుల ప్రదర్శన కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు బుర్రి సతీష్ మాదిగ వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరవుతున్నట్లు చెప్పారు. ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు బొబ్బిలి శ్రీనివాస్ మాదిగ, జిల్లా అధికార ప్రతినిధి కల్లెడ సాయి మాదిగ, ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షులు సాయిచంద్ మాదిగ, ప్రతినిధులు కత్తి బాబు మాదిగ, ఆనంద్ మాదిగ, సురేష్‌మాదిగ, గాడేకర్‌బాబు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న భువనేశ్వరి పీఠాధిపతి



అమ్మవారిని దర్శించుకుంటున్న పీఠాధిపతి కమలానంద భారతి

బాసర, మార్చి, 4 : (ఆంధ్రజ్యోతి) : బాసర సరస్వతి అమ్మవారి ఆలయాన్ని మంగళవారం శ్రీ చిదానంద ఆశ్రమ భువనేశ్వరి పీఠాధిపతి కమలానంద భారతి స్వామి సందర్శించారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ పండితులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు.

బాసర ట్రిపుల్ ఐటీలో కథక్ నృత్య శిబిరం

● ఐదు రోజులపాటు కొనసాగనున్న కార్యక్రమం



కథక్ నృత్యాన్ని తిలకిస్తున్న వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ గోవర్ధన్

బాసర, మార్చి, 4 : (ఆంధ్రజ్యోతి) : స్పిక్ మేకే హెరిటేజ్ క్లబ్, బాసర ఆర్జీయూకేటీ ఆధ్వర్యంలో ఐదు రోజుల కథక్ నృత్య శిబిరం మంగళవారం ప్రారంభమైంది. మార్చి 4 నుంచి మార్చి 8 వరకు కొనసాగనుంది. ప్రముఖ కథక్ నృత్యకారిని ఆర్తిశంకర్, తన శిష్యురాలు రచన ఈ శిబిరంలో నేర్పించనున్నారు. ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొఫెసర్ గోవర్ధన్ మాట్లాడుతూ కనమరుగవుతున్న సాంస్కృతిక కళలను ఆర్జీయూకేటీ విద్యార్థులకు అందిస్తున్నందుకు స్పిక్ మేకేను అభినందించారు. హైదరాబాదు నుంచి బాసరకు వచ్చి ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నందుకు ఆర్తి శంకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలలో విద్యార్థులు మరింత ఉత్సాహం చూపించడం ఆనందంగా ఉందని ఆర్జీయూకేటీ ఏఓ రణధీర్ తెలిపారు. ఈ శిబిరంలో నేర్చుకున్న 60 మంది విద్యార్థులు ఆర్జీయూకేటీ అధ్యాపకులు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 8 నాడు సాక్ ఆడిటోరియంలో మిగిలిన విద్యార్థుల ముందు ప్రదర్శించనున్నారు. ఈ కార్యక్రమాన్ని స్పిక్ మేకే హెరిటేజ్ క్లబ్ ఆర్జీయూకేటీ బాసర కోఆర్డినేటర్ డా. రాకేష్‌రెడ్డి, అసోసియేట్ డీన్ డా.విఠల్, పీఆర్వో డా. విజయ్, స్పిక్ మేకే హెరిటేజ్ క్లబ్ ఆర్జీయూకేటీ బాసర అధ్యాపక గణం వసంతబాబు, బద్రీనారాయణ, రమాదేవి, శృజన పాల్గొన్నారు.

ఆర్జీయూకేటీలో అథ్లెటిక్స్ పోటీలు ప్రారంభం

బాసర, మార్చి, 4 : (ఆంధ్రజ్యోతి) : బాసర ఆర్జీయూకేటీ ట్రిపుల్ ఐటీలో అథ్లెటిక్స్ క్రీడా పోటీలను మంగళవారం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ గోవర్ధన్ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో ఏవో రణధీర్ సాగి, స్పెషల్ ఆఫీసర్ ప్రభాకర్ రావు, పీడీలు, పీటీలు పాల్గొన్నారు.



లైన్‌మన్‌లను సన్మానిస్తున్న విద్యుత్తు శాఖ సీజేఆర్ చావాన్

ఇచ్చోడలో లైన్‌మన్‌లకు అభినందన సభ

ఇచ్చోడ, మార్చి 4(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన లైన్‌మన్ దినోత్సవ కార్యక్రమంలో ఇచ్చోడ, బోథ్, బజార్‌హత్నూర్, నేరడిగొండ మండలాల విద్యుత్తు సిబ్బందికి లైన్‌మన్ దినోత్సవం సందర్భంగా పలువురు లైన్‌మన్‌లకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. ఎంతటి విపత్కర పరిస్థితుల్లోనైనా సేవలందించే లైన్‌మన్‌ల కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో విద్యుత్తు శాఖ సీఈ జేఆర్ చావాన్, డీఈ హరికృష్ణ, డీఈ టెక్ ఈదన్న, ఏడీఈ లక్ష్మణ్, ఇచ్చోడ ఏఈ రాజు, బజార్‌హత్నూర్ ఏఈ శ్రీనివాస్, నేరడిగొండ ఏఈ నాగేంద్రప్రసాద్ , లైన్‌మెన్‌లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ విద్యార్థి డిజిటల్ విద్యను నేర్చుకోవాలి

తలమడుగు, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): మారుతున్న కాల అనుగుణంగా ప్రతీ విద్యార్థి డిజిటల్ విద్యను నేర్చుకోవాలని జిల్లా విద్యాధికారి ప్రణీత కోరారు. అటల్ ఇన్నోవేషన్ మిషన్‌లో భాగంగా తలమడుగు జిల్లా పరిషత్ హైస్కూల్‌కు లాప్ టాప్, డిజిటల్ ల్యాబ్ కోసం 25 ట్యాబ్‌లను మంగళవారం హెచ్‌ఎం వెంకట్‌రావుకు డీఈవో అందజేశారు.

‘దిమ్మెను తొలగించడం బాధాకరం’

నేరడిగొండ, మార్చి 4(ఆంధ్రజ్యోతి): గిరిజన లంబాడాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహరాజ్ ఫొటో దిమ్మెను తొలగించడం బాధాకరమని, దోషులను వెంటనే శిక్షించాలని లంబాడా ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు జాదవ్ మహేందర్ డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో ఆయన మంగళవారం విలేకరులతో ఈ విషయమై మాట్లాడారు. విధ్వంసానికి పాల్పడిన వారిపై ప్రభుత్వం కఠినంగా చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడతామని స్పష్టం చేశారు. ఆయన వెంట లైవ్ మండల అధ్యక్షుడు సందీప్, రాథోడ్ పాండు, తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు పంచ సూత్రాలపై అవగాహన

బోథ్, మార్చి 4(ఆంధ్రజ్యోతి): సోనాల మండల కేంద్రంలోని పదవ తరగతి విద్యార్థులకు అదే పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థి ప్రొఫెసర్ అయిన రడాపు సంతోష్ కుమార్ విద్యార్థులకు మంగళవారం పంచ సూత్రాలపై అవగాహన కలిగించారు. వ్యక్తిత్వ వికాసం స్వీయ అధ్యయనం సమాజంలో నడుచుకునే విధానం వంటి అంశాలపై విద్యార్థుల వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు నరసయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

91 మంది బాలలకు కంటి పరీక్షలు

బోథ్, మార్చి 4(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిలో 91 మంది విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించామని ఆప్తమిక్ ఆఫీసర్ భాస్కరరావు పేర్కొన్నారు. మండలంలోని కోట, సోనాల కేజీబీవీ ఉర్దూ పాఠశాల, తేజపూర్ బోథ్ బాలికల పాఠశాల, బజార్‌హత్నూర్‌లోని పాఠశాలల విద్యార్థులకు రిమ్స్ కంటి వైద్యులు డాక్టర్ రామకృష్ణ వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవీంద్ర ప్రసాద్, మీనా సాగర్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత మహిళకు పరిహారం

బోథ్, మార్చి 4(ఆంధ్రజ్యోతి): మండలంలోని నేరేడుపల్లి గ్రామానికి చెందిన మడవి సులోచన గతంలో పంట చేనులోకి వెళ్తుండగా అడవి పంది చేసింది. దీంతో ఆమె ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స తీసుకోవడం జరిగింది. కాగా, అటవీ శాఖ అధికారులు ప్రభుత్వం నుంచి రూ.78 వేలు మంజూరు అయినట్లు రేంజ్ అధికారి ప్రణయ్ తెలిపారు.

ఆదిలాబాద్‌లో బీజేపీ శ్రేణుల సంబరాలు

ఆదిలాబాద్ రూరల్, మార్చి 4(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ మద్దతు తెలిపిన అభ్యర్థి మల్క కొమురయ్య విజయం సాధించడం పట్ల ఆదిలాబాద్‌లో పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. స్థానిక వినాయక్ చౌక్ వద్ద టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. పార్టీ పట్టణ అధ్యక్షులు వేదవ్యాస్ మాట్లాడుతూ కొమురయ్యను గెలిపించిన ఉపాధ్యాయ లోకానికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న స్థానిక ఎన్నికల్లో సైతం బీజేపీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

ఉట్నూర్: బీజేపీ అభ్యర్థి మల్క కొమురయ్య ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సందర్భంగా బీజేపీ నాయకులు ఉట్నూర్ మండల కేంద్రంలో సంబరాలు నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మంగళవారం బాణసంచా పేల్చి మిఠాయిలు పంచుకున్నారు. ఇందులో నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్, మహిళా నాయకురాలు జాదవ్ సుమన్‌బాయి, జాతీయ నాయకులు శ్రీరాంనాయక్, జిల్లా కార్యదర్శి కొండేరిరమేష్, జిల్లా ఉపాధ్యక్షులు కోలిపాక రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ బాలాజి, జిల్లా, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చోడ: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించిన బీజేపీ అభ్యర్థి మల్క కొమురయ్య భారీ మెజారిటీతో గెలుపొందడంతో మండల కేంద్రంలో బీజేపీ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. ఇందులో మండల అధ్యక్షుడు తహరే రమేష్, తదితరులున్నారు.



ఇచ్చోడలో విజయోత్సవ సంబురాలు జరుపుకుంటున్న నాయకులు

బోథ్: టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి అయిన మల్కా కొమరయ్య బిజెపి అభ్యర్థి గెలుపొందడంతో మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులు టపాకాయలు పేల్చి స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఇందులో మండల కన్వీనర్ బోరే రవీందర్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

తాంసి: ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు సత్తా చాటడంతో మంగళవారం ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు మండలకేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఇందులో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సామ సంతోష్ రెడ్డి, నాయకులు నాగిడి నర్సారెడ్డి, ప్రవీణ్, విలాస్, కిషన్, తదితరులు ఉన్నారు.

భక్తులతో కిటకిటలాడిన పోచమ్మ ఆలయం

బజార్‌హత్నూర్, మార్చి 4(ఆంధ్రజ్యోతి): మండలం పరిధిలోని దేగామ గ్రామ శివారంలో గల పోచమ్మ ఆలయం మంగళవారం రోజున భక్తులతో కిటకిటలాడింది. మండలంలోని ఆదివాసీ గ్రామాల మహిళలు, భక్తులు పెద్దమొత్తంలో హాజరై మొక్కులు తీర్చుకున్నారు. ఆదివాసీ గ్రామాల ప్రజలు కాలినడకన, ఎడ్లబండ్లలో సంప్రదాయబద్ధంగా ఆలయానికి చేరుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఇందులో చింతలసాంగ్వి, బోస్రా, రాంనగర్, సోనేరావు గూడా, జాతర్ల, దేగామ, తదితర గ్రామాల వారు పాల్గొన్నారు.

విద్యుత్‌షాక్‌తో రైతు మృతి

జైనథ్, మార్చి 4(ఆంధ్రజ్యోతి): సాత్నాల మండలంలోని పార్డి(కె) గ్రామానికి చెందిన ఉగ్గె హన్మంత్(50) మంగళవారం విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి.. రాత్రి 9.30 గంటలకు తన పంట చేనులో జొన్న పంటకు నీరు పెడుతుండగా విద్యుత్ తీగ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

ఘనంగా సాయి ఆలయ వార్షికోత్సవం

తలమడుగు మార్చి 4(ఆంధ్రజ్యోతి): మండలంలోని కుచలాపూర్ గ్రామంలో మంగళవారం నిర్వహించిన సాయిబాబా ఆలయ 29వ వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గత మూడు రోజులుగా ఆలయంలో వేద పండితుల మంత్రోచ్ఛరణలతో మహా యజ్ఞ, సాయిబాబా పల్లకీ ఊరేగింపు సద్గురువుల ప్రవచనాలు, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. కాగా మహారాష్ట్ర నుంచి వచ్చిన బాలు మహరాజ్ ప్రవచనాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇందులో కాంగ్రెస్ నాయకులు ఆడే గజేందర్, మాజీ జడ్పీటీసీ గణేష్ రెడ్డి, మాజీ ఎంపీపీ కల్యాణలక్ష్మి, రాజేశ్వరం, మాజీ సర్పంచ్ దేవరావు, మాజీ జడ్పీటీసీ ప్రభాకర్ దీపక్ సంతోష్, తదితరులున్నారు.

మహిళలను పట్టించుకోని పార్టీలు : ఆడె

తలమడుగు, మార్చి 4(ఆంధ్రజ్యోతి): గత పది సంవత్సరాలు పరిపాలించిన బీఆర్ఎస్ పార్టీ, అలాగే కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీలు మహిళలు, మహిళ సంఘాలను ఎవరూపట్టించుకోలేదని కాంగ్రెస్ పార్టీ నియోజవర్గ ఇన్‌చార్జి ఆడె గజేందర్ అన్నారు. మంగళవారం మండలంలోని కుచ్చలాపూర్ గ్రామంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధిపరిచేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నార న్నారు. ఈనెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వేలాది అంగన్‌వాడీ పోస్టులు పూర్తిచేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేస్తోందన్నారు.

ఇద్దరు భార్యలతో కలిసి భర్త చోరీలు

● జల్సాలకు అలవాటు దొంగల ముఠాగా ఏర్పాటు

● భార్యల అరెస్టు.. పరారీలో భర్త : సీఐ

ఆదిలాబాద్ రూరల్, మార్చి 4(ఆంధ్రజ్యోతి): ఆయనకు ఇద్దరు భార్యలు. ఈ ముగ్గురు జల్సాలకు అలవాటు పడి ఎలాగైన తక్కువ సమయంలో డబ్బులు సంపాదించాలని దొంగల ముఠాగా ఏర్పడ్డారు. ఈ క్రమంలోనే ఒంటరి మహిళలే లక్ష్యంగా దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఆదిలాబాద్ పట్టణంలో బస్టాండ్‌లో దొంగతనం చేస్తూ ఈ ముఠాలో ఇద్దరు భార్యలు పోలీసులకు చిక్కగా.. భర్త పరారీ అయ్యాడు. దీనికి సంబంధించి మంగళవారం టూ టౌన్ సీఐ సీహెచ్ కరుణాకర్ రావు వివరాల ప్రకారం.. మహారాష్ట్రలోని ఔరంగాబాద్ తాలూకా చికలతనకు చెందిన తేజు సిందే అనే వ్యక్తి తన ఇద్దరు భార్యలు షైన సిందే, జ్యోతి సిందేలతో కలిసి మహారాష్ట్ర నుంచి ట్రైన్‌లో ముగ్గురు ఆదిలాబాద్‌కు ఫిబ్రవరి 23న వచ్చారు. అయితే అదేరోజు భర్త తేజుసిందే మధ్యాహ్నం ఒంటిగంటకు ఆదిలాబాద్ బస్టాండ్‌లో ఉట్నూర్ మండలంలోని నాగాపూర్ గ్రామానికి వెళ్లడానికి ఏరుకొండ లక్ష్మి అనే మహిళ బస్సు ఎక్కుతోంది. ఇదే క్రమంలో షైనాసిందే ఏరుకొండ లక్ష్మిని మాటలలో పెట్టగా.. ఆమె వద్ద ఉన్న హ్యాండ్ బ్యాగ్‌లో నుంచి జ్యోతి సిందే ఒక చైను, నెక్లెస్, కమ్మలు, ఉంగరం ఆరు తులాల బంగారం దొంగలించారు. దీంతో బాధితురాలు లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని సీఐ పేర్కొన్నారు. దర్యాప్తులో భాగంగా మంగళవారం ఇద్దరు బస్టాండ్‌లో అనుమానాస్పదంగా తిరుగుతూ ఉండగా వారిని అదుపులోకి తీసుకున్నారు. విచారించగా చేసిన నేరాన్ని ఒప్పుకున్నారు. కాగా గత నెల 17న అంబేద్కర్ చౌక్‌లోని బట్టల షాపులో 19 తులాల బంగారం పుస్తెలతాడు చోరీ చేశారు కాగా, ఇద్దరు భార్యలు దొంగతనాలు చేస్తున్న సమయంలో భర్త వారికి సహకరిస్తుంటాని పోలీసులు తెలిపారు. ఇందులో ఇద్దరు భార్యలను రిమాండ్‌కు పంపగా, పరారీలో ఉన్న భర్త కోసం గాలింపు చర్యలు చేపడుతున్నామన్నారు. సమావేశంలో ఎస్సై విష్ణు ప్రకాష్, సిబ్బంది బబిత, అనసూయ, నరేందర్, ప్రవీణ్ పాల్గొన్నారు.

కోతుల దాడిలో మహిళకు తీవ్ర గాయాలు

బోథ్, మార్చి 4(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాలలో విధులు నిర్వహించేందుకు వెళ్తున్న మహిళపై కోతులు దాడి చేశాయి. దీంతో మహిళ చేతికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆమె బోథ్ ప్రభుత్వాసుపత్రికి వెళ్లింది. కాగా, అక్కడి వైద్యులు ప్రథమ చికిత్స చేసిన అనంతరం ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రికి పంపించడం జరిగింది. కాగా ఈ వారం లోపలే ముగ్గురు కోతుల దాడిలో గాయాలైనట్లు పేర్కొంటున్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో అరకొర సేవలు!

(5వ పేజీ తరువాయి...)



నార్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని స్కానింగ్ మిషన్

ఒకరే రేడియాలజిస్టు వైద్యుడు అందుబాటులో ఉన్నారు. ఈ ఆసుపత్రికి ఉమ్మడి జిల్లా నుంచి వైద్యం కోసం గర్భిణులు వస్తుంటారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో స్కానింగ్ పరీక్షలను నిర్వహించక పోవడంతో రిమ్స్ ఆసుపత్రికి రెఫర్ చేస్తున్నారు. దీంతో రిమ్స్ ఆసుపత్రికి గర్భిణులు క్యూకడుతున్నారు. నిత్యం రెండు వందలకు పైగా స్కానింగ్ పరీక్షలను నిర్వహిస్తున్నారు. రిమ్స్ సూపర్ స్పెషాలిటీలోనూ ఒకరు మాత్రమే రేడియాలజిస్టు వైద్యుడు అందుబాటులో ఉన్నాడు. మరో సీనియర్ వైద్యుడి సహకారంతో ఉదయం నుంచి రాత్రి వరకు స్కానింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. స్కానింగ్ కోసం రిమ్స్ ఆసుపత్రికి వస్తున్న గర్భిణులు గంటల తరబడి స్కానింగ్ పరీక్షల కోసం వేచిచూసే పరిస్థితులు ఎదురవుతున్నాయి. మండల, గ్రామీణ ప్రాంతాల నుంచి వస్తున్న గర్భిణులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇకనైనా జిల్లా ఉన్నతాధికారులు మండల ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాల్లోనే స్కానింగ్ పరీక్షలు నిర్వహిస్తే ఇబ్బందులు దూరమవుతాయని చెబుతున్నారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

భీంపూర్, మార్చి 4(ఆంధ్రజ్యోతి): అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో చోటు చేసుకుంది. మంగళవారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పిప్పల్ కోటికి చెందిన రైతు కూలీ గొంటిముక్కుల విలాస్(42) అనే వ్యక్తి సోమవారం సాయంత్రం గ్రామ సమీపంలో పంట పొలాల్లో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి భార్య పుష్పలత తన భర్త అప్పుల బాధతోనే ఆత్మహత్య చేసుకున్నాడని ఫిర్యాదులో పేర్కొంది. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌చార్జి ఎస్సై ముంతాజ్ ఖాన్ తెలిపారు.

పలు ఆలయాల్లో చోరీలు

బజార్‌హత్నూర్, మార్చి 4(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని మహదేవుడి ఆలయం, వీరబ్రహ్మం గారి మందిరంలో రాత్రి వేళ దొంగలు చొరబడి హుండీ, పలు సామగ్రిని దొంగలించారని ఆలయ నిర్వాహకులు తెలిపారు. సోమవారం రాత్రి సమయంలో మహదేవుడి మందిరంలోని హుండీ, పక్కనే ఉన్న గదిలోని వస్తు సామగ్రిని దొంగలించినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఉదయం ఆలయానికి రాగా అక్కడ ఉన్న హుండీ, గదికి ఉన్న షట్టర్‌ను తొలగించి ఉండడంతో వెంటనే వారు పోలీసులకు సమాచారం ఇచ్చామన్నారు. పోలీసులు పెట్రోలింగ్ లేకనే చోరీలు జరుగుతున్నాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

అటవీ ప్రాంతంలో కార్చిచ్చు

ఆదిలాబాద్ రూరల్, మార్చి 4(ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ రూరల్ మండలంలోని చింతగూడ అటవీ ప్రాంతంలో సోమవారం రాత్రి కార్చిచ్చు అంటుకుంది. సమాచారం అందుకున్న ఎస్సీ గౌస్ ఆలం అటవీ అధికారులు, అగ్నిమాపక శాఖను అప్రమత్తం చేశారు. వెంటనే అగ్నిమాపక సిబ్బంది, అటవీ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు.

కారు బోల్తా.. ముగ్గురికి గాయాలు

నేరడిగొండ, మార్చి 4(ఆంధ్రజ్యోతి): మండలంలోని చించోలి వద్ద ప్రమాదవశాత్తు కారు బోల్తా పడిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. బోథ్ నుంచి భైంసాకు వెళ్తున్న క్రమంలో ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ముగ్గురు మహిళలకు గాయాలయ్యాయి. గాయపడ్డ వారు ఒకే కుటుంబానికి చెందినవారు. స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వడంతో వీరిని బోథ్ పీహెచ్‌సీకి తరలించారు. వివరాలు తెలియాల్సి ఉంది.

ఎమ్మెల్సీ విజయంతో నిర్మల్‌లో బీజేపీ శ్రేణుల సంబురాలు



నిర్మల్‌లో మిఠాయిలు పంచుతూ బీజేపీ శ్రేణుల సంబురాలు

నిర్మల్ కల్చరల్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా బీజేపీ బలపరిచిన అభ్యర్థి మల్కా కొమురయ్య ఘనవిజయం సాధించడం పట్ల మంగళవారం నిర్మల్ బీజేపీ శ్రేణులు మిఠాయిలు పంచుకొని సంబురాలు చేసుకున్నారు. నాయ కులు అయ్యన్నగారి భూమయ్య, అంజుకుమార్‌రెడ్డి, సామ రాజేశ్వర్‌రెడ్డి, మేడిసెమ్మె రాజు, శ్రావణ్‌రెడ్డి, అర్జున్, భాస్కర్, కార్తీక్, దిలీప్, తది తరులు పాల్గొన్నారు.

నిర్మల్ రూరల్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : ఓటర్లకు మండల బీజేపీ పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు వెంకట్‌రెడ్డి, జమాల్, అనిల్, నర్సారెడ్డి, లవగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

భైంసాలో హోరెత్తిన విజయోత్సవాలు

భైంసా, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : మల్కా కొమురయ్య గెలుపొందిన సందర్భంగా భైంసాలో బీజేపీ శ్రేణులు చేపట్టిన విజయోత్సవ సంబరాలు హోరెత్తాయి. మంగళవారం మధ్యాహ్నం పార్టీ భైంసా పట్టణ కమిటీ అధ్యక్షుడు ఎనుపోతుల మల్లేశ్వర్, కార్యదర్శి కాండ్లీ భూకిరణ్, ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జీలు బండారి దిలీప్, కాసరోళ్ల ప్రవీణ్ కుమార్, ప్రతినిధి నిజాం వేణుగోపాల్‌ల నేతృత్వంలో విజయోత్సవ సంబరాలు హుషారుగా కొనసాగాయి. ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పాటిల్ నాయకత్వానికి బలపరుస్తూ ప్రదర్శనలు చేపట్టారు. విజయోత్సవ సంబరాల్లో పార్టీ ప్రతినిధులు గౌతం పింగ్లే, రావుల పోశెట్టి, వడ్నపు శ్రీనివాస్, తుమోల్ల దత్తు, గాలిరాజు, ముల్లావార్ అనిల్, హన్మాండ్లు, గోపాల్ సూత్రావేలతో పాటు పలువురు పాల్గొన్నారు.

సారంగాపూర్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలను నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు చంద్రప్రకాష్‌గౌడ్, నరేష్, బడి పోతన్న, తిరుమల చారి, భీమలింగం, దయాకర్‌రెడ్డిలతో పాటు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

సోన్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : బీజేపీ శ్రేణులు సోన్‌లో సంబురాలు చేసుకున్నాయి. కార్యక్రమంలో మండల అధ్యక్షులు మార గంగారెడ్డి, హరీష్‌రెడ్డి, దళితమోర్చా జిల్లా అధ్యక్షులు రాచకొండసాగర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ డాక్టర్ నరేష్, మేకల అశోక్, దాసరి శ్రీనివాస్, అంకం శ్రీనివాస్, సుంచు నవీన్, బర్మ నర్సయ్య, సొన్నపేట గంగారెడ్డి, చిట్యాల సత్యం, గుర్రం నారాయణ, పొల్కం ఉదయ్, అమృత్, మనోహర్, రాజేశ్వర, పి. గణేష్ తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్(జి), మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : మల్కా కొమురయ్యని అత్యధిక మెజారిటీతో గెలిపించిన ఉపాధ్యాయులందరికీ పాదాభివందనాలని పార్టీ మండల అధ్యక్షులు బర్కుంట నరేందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మిట్టపల్లి రాజేందర్, నవీన్, దత్తురాం, లక్ష్మణ్, సుధాకర్, రాము, పల్లపు రాజు, సుదర్శన్‌రెడ్డి, గంగాధర్, రవీందర్, రాకేష్‌లు పాల్గొన్నారు.

బాసర, మార్చి 4 : (ఆంధ్రజ్యోతి) : ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా బీజేపీ బలపరిచిన అభ్యర్థి మల్కా కొమురయ్య ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించడంతో మంగళవారం బాసర మండల కేంద్రంలో బీజేపీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. నాయకులు సతీశ్వర్‌రావు, మాజీ జడ్పీటీసీ రాజేశ్వర్, బాసర మండల బీజేపీ అధ్యక్షులు పీ. సాయినాథ్, శంకర్, మనోహర్, సాయినాథ్, రమేష్ పాల్గొన్నారు.

ముథోల్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : ఎన్నికల్లో విజయంతో స్థానికులకు మిఠాయిలు పంచి పెట్టారు. మండల బీజేపీ అధ్యక్షులు కోరి పోతన్న, ధర్మపురి సుదర్శన్, తాటివార్ రమేష్ పాల్గొన్నారు.

కడెం, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : కడెం మండల కేంద్రంలో టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు.

బ్రిడ్జి నిర్మించాలని గ్రామస్థుల ఆందోళన



ఆందోళన చేస్తున్న గ్రామస్థులు

ముథోల్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : ముథోల్ మండలంలోని బోరేగాం - కారేగాం గ్రామాల మధ్యలో రోడ్డుపై ఉన్న లో లెవెల్ వంతెనను తొలగించి, బ్రిడ్జి నిర్మించాలని గ్రామస్థులు మంగళవారం ఆందోళనకు దిగారు. ముథోల్ నుండి వట్టోలి వరకు కేంద్ర ప్రభుత్వ నిధులతో డబుల్ రోడ్డు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. అయితే లో లెవెల్ వంతెనపై సీసీ రోడ్డు వేయటానికి కాంట్రాక్టర్ సన్నాహాలు చేయడంతో ఈ విషయం తెలుసుకున్న గ్రామస్థులు అక్కడికి వెళ్లి తమ నిరసన వ్యక్తం చేశారు. పాత లో లెవెల్ వంతెనకు పూతలు వేయటం సరికాదని గ్రామస్థులు మండిపడ్డారు. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో భారీ వర్షాలు పడినప్పుడు లో లెవెల్ వంతెనపై నుండి భారీస్థాయిలో వర్షపు నీరు ప్రవహించడంతో తమ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతున్నాయన్న విషయాన్ని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. శాశ్వత పరిష్కారాన్ని చూపాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. లో లెవెల్ వంతెనకు 5 వరుసలు వర్షపు నీరు ప్రవహించడానికి భారీ పైప్‌లైన్ వేయాలి. లేదా బ్రిడ్జి అయిన నిర్మించాలని గ్రామస్థులు ముక్త కంఠంతో డిమాండ్ చేశారు. తమ సమస్యను పట్టించుకోకపోతే ఊర్కునేది లేదని వారు హెచ్చరించారు. ఈ విషయం తెలుసుకున్న రోడ్డు భవనాల శాఖ డీఈఈ సునీల్ గ్రామస్థులతో మాట్లాడారు. ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. దీంతో గ్రామస్థులు శాంతించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎర్రం అమృత మురళి, నాయకులు పండరి, భోజన్న, రామ్ సేనా, కిషన్, భగత్ యూత్ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ముథోల్ తెలంగాణ ఉద్యమకారుల

పోరుబాటను పుస్తకంగా రూపొందించడం అభినందనీయం

భైంసా, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పాటు పడిన ముథోల్ నియోజక వర్గ తెలంగాణ ఉద్యమకారుల పోరుబాట చరిత్రను తెలంగాణ తెలుగు కళానిలయానికి చెందిన కవులు, రచయితల బృందం పుస్తక రూపంలో తీసుకరావడం ఎంతో అభినందనీయమని ముథోల్ మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావ్ పాటిల్ అన్నారు. మంగళవారం భైంసాలోని తన క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారుల చరిత్ర పుస్తకాన్ని రూపొందించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు డా. రామకృష్ణగౌడ్, తెలంగాణ తెలుగు కళానిలయం ప్రతినిధి జాదవ్ పుండలీక్‌రావ్ బృందానికి అభినందించి సన్మానించిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. అమరవీరుల త్యాగఫలితంతోనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందన్నారు. ముథోల్ నియోజకవర్గ పరిధిలో సైతం ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం కొంత మంది యువకులు తమ ప్రాణాలను బలిదానం చేయగా, ఎందరో మంది ఉద్యమకారులు అమరణ నిరాహార దీక్షతో పాటు సకల జనుల సమ్మెను చేపట్టి కేసుల పాలయ్యారని తెలిపారు. ఇలాంటి ఎందరో త్యాగధనులు, ఉద్యమకారుల అంకిత భావాల మూలంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఇలాంటి ఉద్యమకారుల పోరాట పటిమను, త్యాగాలను, అంకిత భావాలను భావి తరాలకు స్ఫూర్తిని కలిగించేలా చరిత్ర రూపంలో పుస్తకాన్ని రూపొందించడం గర్వకారణమన్నారు. పరభాష వ్యామోహంతో ప్రభావాన్ని కోల్పోతున్న తెలుగుభాషకు పూర్వ వైభవం తీసుకవచ్చే దిశగా తెలంగాణ తెలుగు కళా నిలయం అవిరళంగా కృషి చేస్తోందని కొనియాడారు. ఇందులో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బెజ్జంకి ముత్యం రెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముథోల్ తెలంగాణ ఉద్యమకారుల చరిత్ర పుస్తకాన్ని మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావ్ పాటిల్, కవులు, రచయితల బృందం ప్రదర్శించింది.



పుస్తకాలను ప్రదర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావ్‌పాటిల్

స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో

మహిళలకు రుణ వితరణ

నిర్మల్ అర్బన్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చిట్యాల శాఖ ఆధ్వర్యంలో నాలుగు స్వయం సహాయక సంఘాల మహిళలకు 60 లక్షల రుణాలను మంజూరు చేసినట్లు జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్‌గోపాల్ తెలిపారు. మంగళవారం బ్యాంక్ ఆవరణలో లబ్ధిదారులకు రుణమంజూరు పత్రాలను బ్యాంక్ అధికారులతో కలిసి అందజేశారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ పాండు, సిబ్బంది రామకృష్ణ, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ సీఏపై విచారణ చేపట్టిన అధికారులు

దిలావర్‌పూర్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : అవినీతి ఆరోపణలు వచ్చిన మండలంలోని కంజర్ ఐకేపీ సీఏ నిమ్మ ముత్యంపై అధికారులు విచారణ చేపట్టారు. మంగళవారం కంజర్ గ్రామానికి వెళ్లిన ఐకేపీ ఏపీ డిజ జ్ఞాను, ఏపీఎం సులోచన రెడ్డి, శ్రీనిధి అసిస్టెంట్ సురేష్, సీసీలు పోశెట్టి, ముత్యం సాయన్నలు మహిళల సమావేశం ఏర్పాటు చేసి విచారణ చేశారు. కాగా గ్రూపుల వారీగా జరిగిన ఆర్థిక లావాదేవీలపై ఆడిట్ నిర్వహించి, ఆ గ్రూపు సభ్యుల అభిప్రాయాలు సేకరించి ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు ఏపీఎం సులోచనరెడ్డి తెలిపారు.

మద్యం తాగి వాహనాలు నడపకూడదు

కుంటాల, మార్చి, 4 : (ఆంధ్రజ్యోతి) : మద్యం సేవించి వాహనాలు నడపకూడదని ఏఎస్సై దేవన్న అన్నారు. మంగళవారం కుంటాల మండలం కల్లూరు గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ద్విచక్రవాహన చోదకుడు హెల్మెట్ ధరించాలని. నాలుగు చక్రాల వాహనాలు నడిపేవారు సీటు బెల్టు ధరించాలని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు.

పరీక్షలంటే భయపడవద్దు

కుంటాల, మార్చి, 4 : (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు పరీక్షలంటే భయపడవద్దని ఎంఈవో ముత్యం అన్నారు. మంగళవారం మండల కేంద్రం కుంటాలలో ఎంఆర్‌సీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 6వ తేది నుండి ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు అంతేగాకుండా 21 నుండి పదవ తరగతి పరీక్షలు నిర్వహించనున్నట్లు ఈ పరీక్షల్లో పాల్గొనే విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు చెందకుండా ముందుకెళ్లాలని సూచించారు.

గల్ఫ్ అమరుల సభతో బాధిత కుటుంబాలకు న్యాయం

ఖానాపూర్ , మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ ప్రభుత్వం త్వరలో నిర్వహించనున్న గల్ఫ్ అమరుల సభతో బాధిత కుటుంబాలకు న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నట్లు ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు స్వదేశ్ పరికిపండ్ల తెలిపారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా గల్ఫ్‌లో మరణించిన కార్మికుల కుటుంబాలతో హైదరాబాద్ ప్రజాభవన్‌లో త్వరలో తెలంగాణ ప్రభుత్వం గల్ఫ్ అమరుల సంస్మరణ సభను ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తుందన్నారు. ఈ మేరకు రాష్ట్ర మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్ గల్ఫ్ కార్మికుల సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసినట్లు పేర్కొన్నారు. ఈరవత్రి అనిల్ విజ్ఞప్తి మేరకు రాష్ట్రంలో 94 మంది గల్ఫ్ మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున నాలుగు కోట్ల 70 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా సొమ్మును సీఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 1వ తేదీన బాధిత కుటుంబాల జమ చేయించారని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి గల్ఫ్ భరోసా పేరిట నిర్వహిస్తున్న కార్యక్రమంతో గల్ఫ్ మృతుల బాధిత కుటుంబాలలో కాస్త ధైర్యం నింపుతోందన్నారు. త్వరలో నిర్వహించనున్న అమరుల సభతో జిల్లాలోని గల్ఫ్ అమరుల కుటుంబాలకు న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

రాయల సుభాష్ చంద్రబోస్ వర్ధంతి సభకు తరలిరండి

ఖానాపూర్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : 9వ తేదీన ఖమ్మంలో నిర్వహించనున్న రాయల సుభాష్ చంద్రబోస్ తొమ్మిదవ వర్ధంతి సభకు జిల్లా నలుమూలల నుండి పార్టీ శ్రేణులు తరలిరావాలని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా ఉమ్మడి జిల్లా కార్యదర్శి నందిరామయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం పట్టణంలోని మున్సిపల్ పార్క్ ఆవరణలో మండలంలోని అడవి సారంగాపూర్, జిల్లేడు కుంట గ్రామాల్లో ఆ పార్టీ శ్రేణులు నిర్వహించిన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. కార్యక్రమాల్లో ఆ పార్టీ నాయకులు ఎం. అంకుష్ రావు. కుక్కల రాజన్న, మచ్చ శ్రీనివాస్, కుర్మ రాజన్న, గోనె లచ్చన్న, గోనె సత్యనారాయణ, భీమ్‌రావు, చందు, మోహన్, సుందర్, కర్రు, ఆత్రం భీమ్‌రావు, లింగు పటేల్, బాపు, లక్ష్మణ్, గోరేబాయ్, సోనేరావు, నాగరావు, తులసిరామ్, జిజ్ఞాక్‌రావు, తదితరులున్నారు.

సమీకృత గురుకులాన్ని ముథోల్‌లో ఏర్పాటు చేయాలని వినతి

ముథోల్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : ముథోల్ తాలూకా కేంద్రంలో సమీకృత యంగ్ ఇండియా గురుకులమును ఏర్పాటు చేయాలని మహాత్మా జ్యోతిబాపూలే ప్రజావాణి - ప్రజా భవన్ హైదరాబాద్‌లో మంగళవారం నోడల్ అధికారికి ముథోల్ మాజీ సర్పంచ్ వెంకటాపూర్ రాజేందర్ వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఇప్పటికే పలుమార్లు స్థల సేకరణకై జిల్లా, మండల అధికారులు వచ్చి గురుకులం పక్కన స్థలం చూసినా ఏవేవో రాజకీయ కారణాల వలన ముథోల్‌లో గురుకులం మొదటి రెండు దశల్లో కూడా ఏర్పాటుకు నోచుకోవడం లేదని పేర్కొన్నట్లు తెలిపారు. కనీసం ఇప్పుడైనా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గురుకులాల ఏర్పాటులో ముథోల్ కూడా ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

సారంగాపూర్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ దశరథ్ రాజేశ్వర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ... తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఇచ్చిన మాట ప్రకారం అమలు చేస్తున్న గ్యారంటీలను ప్రజల్లోకి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తీసుకెళ్లి సంక్షేమ పథకాలను వివరించాలన్నారు.

అధిక యూరియా వినియోగంతో పంటలకు చేటు

పెంబి, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : సరైన విత్తనాన్ని సరైన సమయంలో సముచిత స్థాయిలో పోషకాలు కలిగిన సరైన భూమిలో నాటినప్పుడే మంచి పంట దిగుబడులు సాధ్యమవుతాయని పెంబి మండల వ్యవసాయ అధికారి నవీన్ అన్నారు. మంగళవారం అధికారులు రాజ్‌కుమార్, నాగమణిలతో కలిసి మండలంలోని నాగపూర్‌లో రైతులకు అధిక యూరియా వాడకం వల్ల పంటలలో జరిగే అనర్థాలపై సంపూర్ణ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.



ఇసుక గుట్ట చుట్టూ అక్రమంగా మొరం తవ్వి తరలించిన అక్రమార్కులు

మొరం తవ్వి టిప్పర్లలో లోడ్ చేస్తున్న దృశ్యం

యథేచ్ఛగా ఇసుక గుట్ట చుట్టూ మొరం తవ్వకాలు

● పట్టా భూముల పేరుతో అక్రమ దోపిడీ ● గుట్టకు పొంచి ఉన్న ప్రమాదం ● రెచ్చిపోతున్న అక్రమార్కులు

దిలావర్‌పూర్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : అక్రమార్కులకు అడ్డూ.. అదుపూ లేకుండా పోతోంది. ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ అక్రమ మైనింగ్ దందాతో అడ్డగోలుగా సంపాదిస్తూ కోట్లకు పడ గలెత్తుతున్నారు. ఇంత జరుగుతున్నా అక్రమ దందాలను అడ్డుకోవాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారు. అధికారుల అలసత్వం అక్రమార్కులకు వరమవుతోంది. మండలంలో అక్రమ మొరం తవ్వకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. ప్రకృతికి అద్దం పట్టే గుట్టలు ఆనవాళ్లు లేకుండా పోతున్నాయి.

ఆధ్యాత్మికత ఉట్టిపడే ఇసుక గుట్ట

చుట్టూ పచ్చని పంట పొలాల మధ్య ప్రకృతికి అద్దం పట్టే ఇసుక గుట్ట.. గుట్టమీద పవిత్ర మౌలాలి బాబా దర్గా ఉంది. ఎంతో మంది భక్తుల ఇలవేల్పు మౌలాలి బాబా దర్గాను దర్శించు కునేందుకు ప్రతీ రోజు భక్తులు వస్తుంటారు. ఇసుక గుట్టను ఆనుకుని చుట్టూ ఉన్న పంట పొలాల్లోనే కూరగాయలు, ఇతర పంటలు సాగు చేస్తూ బ్రతుకు బండి లాగుతున్నారు. ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లుతున్నా ఇసుక గుట్టపై అక్రమార్కుల కన్ను పడింది. ఎలాంటి అనుమతులు లేకుండానే జేసీబీలతో తవ్వి విలువైన సందప దోచు కుంటున్నారు. అక్రమంగా మొరంను నిర్మల్ పట్టణంతో పాటు ఇతర ప్రాంతాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. గుట్ట చుట్టూ తవ్వకాలు చేపడుతున్నారు. అది ఇప్పుడు పెద్ద లోయను తలపిస్తోంది. ఇలాగే కొనసాగితే గుట్ట ఆనవాళ్లు లేకుండా పోయిన అతిశయోక్తి కాదు.

ఇప్పటికే కచ్చాయి గుట్ట కనుమరుగు

కాల్వ తండా కచ్చాయి గుట్టను అక్రమార్కులు ఇప్పటికే కనుమరుగు చేశారు. కేవలం గుట్ట మీద ఉన్న శివాలయం చుట్టూ మాత్రమే మిగిలి ఉంది. రోజు వందల సంఖ్యలో అక్రమార్కులు మొరం తరలించారు. వ్యవసాయమే జీవనాధారం కావడంతో స్థానిక రైతులు పలుమార్లు అక్రమంగా మొరం తరలిస్తున్న టిప్పర్లను అడ్డుకున్నప్పటికీ అక్రమార్కులకు అర్థ బలంతో పాటు రాజకీయ అండ ఉండ టంతో రైతులు దిక్కుతోచని పరిస్థితి ఎదుర్కొంటున్నారు. అక్రమంగా మొరం తరలించి సొమ్ము చేసుకుంటున్న అక్రమార్కులు మాత్రం రూ. కోట్లకు పడగలెత్తుతున్నారు.

పట్టా భూముల పేరుతో అక్రమ దందా

ఇసుక గుట్ట చుట్టూ ఉన్న భూములన్నీ ఎస్సారెస్పీ ముంపు గ్రామాల రైతులకు డీ-1 కింద ఇచ్చిన పట్టా భూములు కాగా వీటిని చదును పేరుతో అక్రమార్కులు విలువైన మొరం తవ్వకాలు చేపట్టి సొమ్ము చేసుకుంటున్నారు. రైతులకు ఎంతో కొంత ముట్టజెప్పి, లేదంటే భూమిని చదును చేయిస్తామని చెప్పి నమ్మబలికి సొమ్ము చేసుకుంటున్నారు. నిబంధనల ప్రకారం క్వారీ తీసే ముందు రెవెన్యూ, లేదా మైనింగ్ శాఖ అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుంది. కానీ ఎక్కడా అనుమతులు పొందకుండా అక్రమంగా మొరం తవ్వకాలు చేసి అమ్ముకుంటున్నారు.

ద్విచక్ర వాహనదారుల కళ్లలో మిట్టి..

ఇసుక గుట్ట నుంచి మొరం తరలించే టిప్పర్లు నేరుగా 61వ జాతీయ రహదారి పైకి వస్తాయి. అటు నిర్మల్ వైపు గాని, ఇటు భైంసా వైపు గాని వెళ్తుంటాయి. అయితే మొరం లోడుతో ఉన్న టిప్పర్లపై ఎలాంటి కప్పులు వేయకుండా వెళ్తుండటంతో టిప్పర్ల వెనుక ప్రయాణించే ద్విచక్ర వాహన చోదకులకు కళ్లలో మట్టి పడి వాహనాలు అదుపు తప్పి ప్రమాదాలకు గురవుతున్నాయి. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఎవరు పట్టించుకోవడం లేదని ద్విచక్ర వాహన చోదకులు అంటున్నారు.

చోద్యం చూస్తున్న అధికారులు

పట్ట పగలే వందలాది టిప్పర్ల మొరం అక్రమంగా తరలిస్తున్నప్పటికీ మైనింగ్ శాఖ అధికారులు, రెవెన్యూ శాఖ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తుండటం అనుమానాలకు తావిస్తోంది. గుట్టను పూర్తిగా తవ్వి మొరంను అమ్ముకుంటున్న అక్రమార్కుల పట్ల అధికారుల వ్యవహారశైలిపై విమర్శలు వస్తున్నాయి. కచ్చాయి గుట్ట దాదాపు కనుమరుగయ్యే పరిస్థితికి వచ్చింది. ఇసుక గుట్ట రోజు రోజుకు కుంచించుకు పోతున్నా అధికారులకు కనిపించడం లేదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

ఎవరికీ అనుమతులు ఇవ్వలేదు..

● స్వాతి, తహసీల్దార్, దిలావర్‌పూర్

మొరం తవ్వకాలకు ఎవరికి అనుమతులు ఇవ్వలేదు. ఎవరైనా తవ్వకాలు చేపడితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటాం. విచారణ చేసి బాధ్యులపై కఠిన చర్యలు చేపడతాం. ఇసుక, మొరం అనుమతులు లేకుండా తవ్వకాలు చేసి అక్రమంగా తరలిస్తే ఎవరిని ఉపేక్షించే ప్రసక్తి లేదు. తప్పకుండా చర్యలుంటాయి.

బరంపూర్ కొండపై ఉత్సవ విగ్రహాలతో స్వామివారి రథోత్సవ ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు



ముగిసిన బ్రహ్మాండ నాయకుని బ్రహ్మోత్సవాలు

● గోవింద నామస్మరణతో మార్మోగిన బరంపూర్ తిరుమల కొండ

● తెలంగాణ తిరుపతిగా అభివృద్ధి పరిచేందుకు కృషి: ఎమ్మెల్యే అనిల్ జాదవ్

తలమడుగు, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం బరంపూర్ కొండపై స్వయంభుగా వెలసిన వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా ఘనంగా నిర్వహించారు. మంగళవారం బ్రహ్మోత్సవాలు ముగింపు సందర్భంగా ఆలయంలో నిర్వహించిన సుదర్శన మహా యజ్ఞం, పూర్ణహుతి శ్రీదేవి భూదేవి శ్రీనివాసరావు స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు గోవింద నామస్మరణతో బరంపూర్ తిరుమల కొండ మార్మోగిపోయింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భోత్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుత బరంపూర్ కొండపై వెలసిన వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని తెలంగాణ తిరుపతిగా అభివృద్ధి పరిచేందుకు కృషిచేస్తానన్నారు. అదేవిధంగా ఆలయ అభివృద్ధి కమిటీ గ్రామస్థుల సహకారం భక్తుల సహకారంతో ఆలయం మరింత అభివృద్ధి చెందాలని కోరారు. సాయంత్రం ఉత్సవ విగ్రహాలతో కొండపై నుంచి భాజాభజంత్రీలతో సాంస్కృతిక, సాంప్రదాయ నృత్యాలతో కనుల పండుగ రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కేదారేశ్వర్ రెడ్డి. సహకార సంఘం చైర్మన్ దామోదర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ గణేష్ రెడ్డి, బాపన్న, తహసీల్దార్ రాజమోహన్, సామాజిక కార్యకర్త ముడుపు మౌనిష్‌రెడ్డి, వీడీసీ అధ్యక్షుడు శ్రీనివాస్, కమిటీ సభ్యులు బి. మల్లేష్, నాగిరెడ్డి, రాజు, ప్రతాప్, రమాకాంత్ పొట్టి పెళ్లి శ్రీనివాస్, వేద పండితులు రాంగోపాల్ చారి, కళ్యాణ్ చారి, స్వస్తిక్ స్వామి పాల్గొన్నారు.



రథోత్సవంలో పాల్గొని తాడుతో రథాన్ని లాగుతున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

వేసవికాలం జలపాతం వద్ద బోటింగ్ వసతికి ఏర్పాట్లు



బోథ్ రేంజ్ కార్యాలయానికి వచ్చిన లైఫ్ జాకెట్లు

బోథ్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పొచ్చెర జలపాతం వద్ద వేసవి కాలం పర్యాట కులను ఆకట్టుకునేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. అందులో భాగంగానే జలపాతం కింది భాగంలో పర్యాటకులు సేదతీరి ఈత నేర్చుకునేందుకు ఏర్పాటు చేస్తున్నారు.

● పర్యాటకులను ఆకర్షించేందుకు..

వేసవికాలంలో జలపాతం నుంచి జాలు వారే నీరు లేకపోవడంతో జలపాతం అందాలను చూసేందుకు వచ్చేవారు నీరు లేకపోవడంతో వెనుతిరిగి పోతున్నారు. అయితే కింది భాగంలో మాత్రం కావలసినంత నీరు ఉండడంతో పాటు బోర్డింగ్ సౌకర్యం సైతం ఏర్పాటు చేసుకునేందుకు అనుకూలంగా ఉండడంతో అధికారులు ఈ దిశగా ఆలోచన చేస్తున్నారు. బోటింగ్ సౌకర్యం సహితం ఏర్పాటు చేస్తే బాగుంటుందన్న ఆలోచనతో అధికారులు సైక్లింగ్ బోట్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదన సిద్ధం చేశారు. దీంతో పర్యాటకుల సంఖ్య పెరిగే ఆస్కారం ఉంది.

● అందరికీ అవకాశం కల్పిస్తాం



జలపాతం వద్ద పర్యాటకులకు సైక్లింగ్ సౌక ర్యంతో పాటు ఈత నేర్చుకు నేందుకు 20 లైఫ్ జాకెట్లను తెప్పించామని రేంజ్ అధికారి ప్రణయ్ తెలిపారు. రూ.40 వేలు వెచ్చించి లైఫ్ జాకెట్లను తీసుకురావడం జరిగిందన్నారు. అయితే జలపాతం వద్ద ఉండే వాచర్లకు సహితం వీటిని ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎవరైనా ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోతూ ఉంటే వారిని కాపాడేందుకు వాచర్లు లైఫ్ జాకెట్లు వేసుకొని జలపాతంలోకి వెళ్లే ఆస్కారం ఉందన్నారు. వేసవి కాలంలో ఈ ప్రాంత యువకులు వేసవిలో ఈత నేర్చుకునేందుకు మహారాష్ట్రలోని కిన్వాట్ సమీపంలోని ఈత కొలను వెళతారని మరికొంత మంది ఆర్మూర్ ప్రాంతానికి వెళ్లి రోజంతా స్నానాలు చేసి వస్తున్నారన్నారు. అయితే స్థాని కంగానే ఆ వసతి కల్పిస్తే పర్యాటకుల సంఖ్య పెరగడంతో పాటు వేసవి విడిది సైతం ఉండే ఆస్కారం ఉందన్నారు. జలపాతం కింది భాగంలో పచ్చని చెట్లతో నిండి ఉండడంతో పర్యాటకులు ఎక్కు వగా వచ్చే ఆస్కారం ఉందని పేర్కొన్నారు.

● ప్రణయ్, రేంజ్ అధికారి

నరకాన్ని తలపిస్తున్న గ్రామీణ రహదారులు

● నడవడానికి సైతం తప్పని ఇబ్బందులు ● పట్టించుకోని అధికారులు



కంకర లేచిన సాలెవాడ కె రోడ్డు



ఘన్‌పూర్ రోడ్డు పై గుంతల్లో ప్రయాణిస్తున్న ప్రజలు



బిటమిన్ కొట్టుకుపోయిన శంభుగూడ రోడ్డు

ఉట్నూర్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల రోడ్లన్నీ గుంతలమయం కావడంతో ప్రజలు నడవడానికి సైతం నరకయాతన పడుతున్నారు. ప్రభుత్వాలు మారుతున్న గ్రామీణ ప్రాంతాల ప్రజల రోడ్ల పరిస్థితి మారడం లేదని ప్రజలు వాపోతున్నారు. దశాబ్దాలుగా రోడ్లకు మరమ్మతులు కరువైపోవడంతో గ్రామీణ అష్ట కష్టాలు పడుతు న్నారు. ఉట్నూర్ మండలంలోని పులిమడుగు నుంచి సాలెవాడ కె వెళ్లే రహదారి పూర్తిగా కంకరలేచి ఉండడంతో నవడానికి సైతం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సాలెవాడు కేలో ఉన్న శివాలయం సందర్శనకు వెళ్లే భక్తులు సైతం ఇబ్బందులు పడుతున్నారు.ఈ రోడ్డు గుండా ప్రజా ప్రతినిధులు తరచూ వెళ్లి వస్తున్న వారు సైతం తమ కష్టాలు పట్టించుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. మండలంలోని ఆర్ అండ్‌బీ రోడ్డు నుంచి జైత్రం తండా మీదుగా నర్సాపూర్ వెళ్లే రహ దారి సైతం కంకర లేచి పోయి ద్విచక్ర వాహనాలు సైతం నడవలేని దుస్థితికి చేరుకుంది.రోడ్డు వెంట భారీ గుంతలు ఉండడంతో వాహనాలు ఎక్కడ పడిపోతాయోనని ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. ఉట్నూర్ మండలంలోని దంతనపల్లి ఆర్‌అండ్‌బీ రహదారి నుంచి గన్‌పూర్ వెళ్లే ఉన్న రహదారికి మరమ్మతులు చేయించడానికి సైతం అటవీ శాఖ అధికారులు అడ్డంకులు చెప్పడంతో కనీసం గుంతలలో మొరం వేయలేక పోతున్నారు. ఉట్నూర్ మండలంలోని కొత్తగూడెం జి నుంచి శంభుగూడ రహదారిపై పూర్తిగా బిటమిన్ లేచిపోవడంతో కంకర తేలి ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు (స్టాండర్స్) పడుతున్నారు.

గ్రామీణులకు అందని ఉచిత బస్సు పథకం

ప్రజా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీలలోని ఉచిత బస్సు పథకం గ్రామీణులకు అందని ద్రాక్షగా మారింది. ఉట్నూర్ మండలం లోని గ్రామీణ ప్రాంతలకు రోడ్లు ఉన్న పల్లె వెలుగు బస్సులు నడవక పోవడంతో గ్రామీణులకు ఉచిత బస్సు ప్రయాణం అంతంత మాత్రమే అయింది. కేవలం రోడ్డు వైపు ఉన్న గ్రామాలకు మాత్రం బస్సు సౌకర్యం ఉండగా గ్రామీణ ప్రాంతాలకు రోడ్లు ఉన్న ఆర్టీసీ అధికారులు బస్సులు నడపక పోవడంతో గ్రామీణలో ఉచిత బస్సు ప్రయాణం నోచుకోవడం లేదు. గ్రామీణ ప్రాంతాల రోడ్లు మెరుగు పరిచి ఉచిత బస్సు సౌకర్యం అందుబాటులోకి తెస్తే ప్రజలు మరింత హర్షిస్తారని పరిశీలకులు అంటున్నారు.

చికెన్ దుకాణాలు వెలవెల

● బర్డ్ ఫ్లూతో తగ్గిన వ్యాపారం ● ఆందోళనలో వ్యాపారులు



గిరాకీ లేక వెలవెలబోతున్న చికెన్ సెంటర్

సారంగాపూర్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : గత కొన్ని రోజుల నుంచి బర్డ్ ఫ్లూ కారణంగా ప్రజలు చికెన్ తినేందుకు జంకుతున్నారు. దీంతో గత పదిహేను రోజుల వ్యవధిలో చికెన్ ధరలు అమాంతంగా పడి పోవడంతో వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు. ప్రతీరోజు కళకళలాడే దాబాలు, హోటళ్లు గిరాకీ లేక వెలవెలబోతున్నాయి. కొద్ది రోజులుగా కోళ్లకు బర్డ్ ఫ్లూ సోకిందని సోషల్ మీడియాలో వార్తలు రావడంతో చికెన్ కొనేందుకు ప్రజలు ఆసక్తి కనబరచడం లేదు. బర్డ్ ఫ్లూ వైరస్ కారణం కోళ్ల ఫామ్, చికెన్ సెంటర్లు, దాబాల హోటల్ యజమానులు నష్టం వాటిల్లుతుందని పేర్కొంటున్నారు. మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో చికెన్ సెంటర్లలో కొన్ని క్వింటాళ్ల చికెన్ విక్ర యం చేశామని, ప్రస్తుతం గిరాకీ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామం టున్నారు. అలాగే హోటళ్లలో, దాబాలలో చికెన్ బిర్యాని విక్రయం కావడం లేదని వ్యాపారులు వాపోతున్నారు. నిత్యం కళకళలాడే చికెన్ సెంటర్లు బర్డ్ ఫ్లూ వైరస్ భయంతో బోసిపోతున్నాయి. దీంతో చికెన్ వ్యాపారులు దెబ్బతినడంతో దిక్కు తోచని స్థితిలో ఉన్నామని, తమ కుటుంబాలను పోషించే పరిస్థితి లేక ఇబ్బందులను ఎదుర్కొనే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రెండు క్వింటాళ్ల చికెన్ విక్రయించే వాళ్లం

● అరుణ్, చికెన్ సెంటర్ యజమాని



ప్రతీ రోజు క్వింటాల్ నుంచి రెండు క్వింటాళ్ల చికెన్ విక్రయాలు జరిగేవి. రోజుకు రూ. రెండు వేల నుంచి మూడు వేల వరకు ఆదాయం వచ్చేది. బర్డ్ ఫ్లూ కారణంగా చికెన్‌పై ప్రజలు ఆసక్తి కనబర్చడం లేదు. కనీసం పది కిలోల చికెన్ కూడా విక్రయించడం లేదు.

కుటుంబాలను పోషించలేకపోతున్నాం

● రమేష్, చికెన్ సెంటర్‌లో పని చేసే కూలీ



బర్డ్ ఫ్లూ వైరస్ కారణంగా చికెన్‌పై ప్రజలు ఆసక్తి చూడపం లేదు. దీంతో గిరాకీ లేకపోవడంతో తమ కుటుంబాలను పోషించలేక పోతున్నాం. అప్పులు తీసుకవచ్చి కుటుంబాన్ని పోషించే పరిస్థితి నెలకొంది. వ్యాపారాలు లేక చికెన్ సెంటర్లను మూసి వేసే పరిస్థితి వచ్చింది.

విద్యార్థులను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే!



హైదరాబాద్‌కు బయలుదేరిన లఖంపూర్ విద్యార్థులు

నేరడిగొండ, మార్చి 4 (ఆంధ్ర జ్యోతి): విద్యార్థులు తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని లఖంపూర్ బాలికల ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అశోక్ రావు అన్నారు. సోమవారం పీఎం శ్రీ పథకంలో భాగంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా ఆదేశాల మేరకు లఖంపూర్ పాఠశాలలోని 150 మం ది విద్యార్థినులు, పాఠశాల ఉపా ధ్యాయులు హైదరాబాద్‌లోని ఇస్రో, టీ హబ్, బిర్లా, ప్లానిటేరియం, బిర్లా మందిర్, సెక్రటేరియట్, లుంబిని పార్కు, అంబేద్కర్ విగ్రహం, ట్యాంక్ బండ్ తదితర ప్రదేశాలను సందర్శించారు. పీఎం శ్రీ పథకం ఉద్దేశం గ్రామీణ ప్రాంతాల్లో చదువు కుంటున్న విద్యార్థులు అందరికీ సైన్స్ టెక్నాలజీపై అవగాహన, వారు కూడా అందులో భాగస్వాములు కావడం, భావితరాల సైంటిస్టులుగా తయారు కావడం, కొత్త ఇన్నోవేషన్స్ చేయడం పట్ల అవగాహన కల్పించడం జరిగిందని ప్రధానోపాధ్యాయుడు అశోక్‌రావు తెలిపారు.

బహిరంగ ప్రకటన

ICICI Bank | నమోదిత కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్, చక్లి సర్కిల్ సమీపాన, పాత పద్రా రోడ్, వడోదర - 390 007
కార్పొరేట్ కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, ముంబాయి 400 051.

బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

ICICI బ్యాంక్ లిమిటెడ్ ("ICICI బ్యాంక్") నుండి వారిచే వినియోగించబడిన బంగారు ఆభరణాలపై రుణవసతి ("వసతి")గా పొందిన వారి బకాయి మొత్తములను చెల్లించవలసినదిగా దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలకు నోటీసులు జారీ చేయబడినవి. తమ బకాయిలను తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, తప్పనిసరి పరిస్థితిలో మార్చి 15, 2025న తనఖా చేయబడిన బంగారు ఆభరణములకు మేము ఇ-వేలము నిర్వహించుచున్నాము. ముందస్తు సమాచారం లేకుండా ఖాతాను తొలగించు / వేలము తేదీని మార్చు హక్కును ICICI బ్యాంక్ కలిగియున్నది. ఇ-వేలము ఆన్‌లైన్ ద్వారా మ.12.30 గం. నుండి మ.3.30 గం.ల మధ్య https://gold.samil.inలో నిర్వహించబడును. సవివర నియమ నిబంధనల కొరకు దిగువ ఇచ్చిన వెబ్‌సైట్‌ను లాగిన్ అవ్వండి. ఒకవేళ రుణగ్రహీత మరణించినచో న్యాయవారసులకు అన్ని నిబంధనలు వర్తిస్తాయి.

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: ఆదిలాబాద్-రాజీవ్ నగర్	
664862601839	వికాష్ రాథోడ్
శాఖ పేరు: ఆర్మూర్	
069562011910	వాయిద చిన్న గంగారాం
069562012530	తొర్రూరం నగేష్
శాఖ పేరు: ఆసిఫాబాద్	
230762000343	మల్లేపల్లి భీమ్ రావు
శాఖ పేరు: భువనగిరి	
380162005503	ఆదిమ్ రుతు
శాఖ పేరు: బెల్లాల్	
220262000934	సుమ్మయా ఫిర్దౌస్
శాఖ పేరు: [illegible]	
221862002097	బత్తుల మల్లేష్
221862002790	గుడ్డిపర్తి శ్రీధర్
శాఖ పేరు: గద్వాల్	
092062015865	పి నాగరాజు
శాఖ పేరు: హుజూరాబాద్, తెలంగాణ	
362962003179	బోయినపల్లి నరేష్
శాఖ పేరు: హైదరాబాద్- మోతీ నగర్	
236662002311	రహీం ఉన్నీసా
శాఖ పేరు: హైదరాబాద్-నిజాంపేట II	
492162000072	లక్ష్మీ సౌజన్య బొర్రులూరు
శాఖ పేరు: హైదరాబాద్, ప్రగతి నగర్ II	
457262000197	చంద్రికా బాజిమర్గల
శాఖ పేరు: హైదరాబాద్- బాలానగర్ క్రాస్ రోడ్	
726962000722	మోర్తద్ భవానీ కుమార్
శాఖ పేరు: హైదరాబాద్-మెహిదీపట్నం	
024562009120	[illegible]
శాఖ పేరు: జగిత్యాల	
280862009430	రేఖ్యా మహేష్
శాఖ పేరు: జమ్మికుంట	
412762004217	సోమసాని సుధాకర్
412762004222	ముదిరె [illegible]
శాఖ పేరు: ఖమ్మం-గాంధీ చౌక్	
130062006329	[illegible]
శాఖ పేరు: కోరుట్ల	
775562000778	రూతి మహేష్ కుమార్
శాఖ పేరు: లింగంపల్లి	
762162000146	[illegible]
శాఖ పేరు: మహబూబాబాద్	
760162003889	గిద్దెల వీరభద్రం
శాఖ పేరు: మెదక్	
069062024702	బందెల సాయిలు
069062024686	అగ్గేవా జమ్ము దేవి
శాఖ పేరు: మోహనరావుపేట	
220862001102	వేములవాడ శ్రీనివాస్
220862002020	ముద్దం చిన్నమ్మ
శాఖ పేరు: ముధోల్-ఆంధ్రప్రదేశ్	
204562005101	కట్టకింద గంగాధర్
204562006218	బోంద్లే శకుంతల
శాఖ పేరు: నిజామాబాద్	
653162007392	తులసి రాధిక
శాఖ పేరు: పెద్దపల్లి	
068362019318	రవీందర్ వెన్నం
శాఖ పేరు: పెద్దూరు	
221062000078	[illegible]
శాఖ పేరు: సంగారెడ్డి	
131205010327	[illegible]
శాఖ పేరు: [illegible]	
222462001174	[illegible]
శాఖ పేరు: వనపర్తి	
131162016873	దమ్మగట్ల విష్ణువర్ధన్ రెడ్డి
131162019025	మాచిపల్లి మల్లేష్
131162022846	పొత్తినేని సతీష్ కుమార్
131105024023	[illegible]

తేది : 05.03.2025
ప్రదేశం: జగిత్యాల, మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి, మహబూబాబాద్, నిర్మల్, కొమరం భీమ్ (ఆసిఫాబాద్), ఆదిలాబాద్, మెదక్, సంగారెడ్డి, హైదరాబాద్, పెద్దపల్లి, కరీంనగర్, రాజన్న (సిరిసిల్ల), జోగులాంబ (గద్వాల్), నాగర్‌కర్నూల్, వనపర్తి, నిజామాబాద్, ఖమ్మం.

సం/- అధీకృత అధికారి, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరపున



● ఇచ్చోడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (ఇన్‌సెట్‌లో నిరుపయోగంగా కనిపిస్తున్న స్కానింగ్ మిషన్



● ఇంద్రవెల్లిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మూలనపడి ఉన్న స్కానింగ్ మిషన్

ప్రభుత్వ ఆసుపత్రుల్లో.. అరకొర సేవలు!

- జిల్లాలో 9 స్కానింగ్ సెంటర్లు.. ఒకరే రేడియాలజిస్టు
- అత్యవసర సమయంలో ప్రైవేట్ ఆసుపత్రులే దిక్కు
- మూడు పీహెచ్‌సీల్లో పూర్తిగా నిలిచిపోయిన స్కానింగ్ పరీక్షలు
- రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలోనూ ఇబ్బందికర పరిస్థితులే..
- స్కానింగ్ పరీక్షల కోసం రోజుల తరబడి గర్భిణుల ఎదురుచూపులు
- జిల్లావ్యాప్తంగా మొత్తం 21 పీహెచ్‌సీలు, 2 సీహెచ్‌సీలు, 5 అర్బన్ హెల్త్ సెంటర్లు, మరో రెండు బస్తీ దవాఖానాలు

ఆదిలాబాద్, మార్చి 4(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల వసతులను కల్పిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నా.. క్షేత్రస్థాయిలో మాత్రం దానికి భిన్నమైన పరిస్థితులే కనిపిస్తున్నాయి. ముఖ్యంగా గర్భిణుల విషయంలో అరకొరగానే వైద్యసేవలను అందిస్తున్నారు. ప్రతీ మూడు, నాలుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు కలిపి ఒక స్కానింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. కాని అవి సక్రమంగా పని చేయక పోవడంతో స్కానింగ్ పరీక్షల కోసం జిల్లా కేంద్రానికి పరుగులు తీయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. జిల్లాలో మొత్తం 21 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 2 సీహెచ్‌సీలు, 5 అర్బన్ హెల్త్ సెంటర్లు, మరో రెండు బస్తీ దవాఖానాలు ఉన్నాయి. ఇందులో 9 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో స్కానింగ్ మిషన్లు అందుబాటులో ఉండగా రేడియాలజిస్టు వైద్యుడు ఒకరు మాత్రమే ఉన్నట్లు తెలుస్తుంది. దీంతో వారానికి ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్కానింగ్ పరీక్షలను నిర్వహిస్తూ సేవలను అందిస్తున్నారు. కొన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనైతే రెండు, మూడు నెలలకోసారి స్కానింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తుంది. అత్యవసరమైతే ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రికి రెఫర్ చేస్తున్నారు. గతంలో గర్భిణుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని గత జిల్లా కలెక్టర్ జ్యోతిబుద్ధప్రకాష్ పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు స్కానింగ్ మిషన్లను మంజూరు చేయించారు. స్కానింగ్ పరీక్షల కోసం దూరభారంతో గర్భిణులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సుమారుగా 40 నుంచి 60 కి.మీ.ల దూరంలో ఉన్న సిరికొండ, ఇచ్చోడ, ఇంద్రవెల్లి, బజార్‌హత్నూర్, బేల, నేరడిగొండ మండలాల నుంచి గర్భిణులు జిల్లాకేంద్రానికి స్కానింగ్ పరీక్షల కోసం వస్తున్నారు. ముఖ్యంగా పేద, మధ్య తరగతి వారే ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవల కోసం వెళ్తున్నారు. స్థానికంగానే వైద్య పరీక్షలకు అవసరమైన ఏర్పాట్లు చేస్తే దూరభారం, ఆర్థిక ఇబ్బందులు తప్పుతాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ప్రైవేట్‌లో అడ్డగోలుగా వసూళ్లు

గర్భిణులు గర్భం దాల్చినప్పటి నుంచి ప్రసవించేంత వరకు రెండు, మూడుసార్లు స్కానింగ్ పరీక్షలను తప్పనిసరిగా నిర్వహించాల్సి ఉంటుంది. దీన్ని బట్టే గర్భంలోని శిశువు ఎదుగుదలను గుర్తించి అవసరమైన వైద్యాన్ని అందించే అవకాశం ఉంటుంది. కొన్ని సందర్భాల్లో తల్లి బిడ్డల ఆరోగ్య పరిస్థితి స్కానింగ్ పరీక్షల ద్వారానే నిర్ధారిస్తారు. సరైన ఎదుగుదల, హార్ట్‌బీట్ లేని గర్భాన్ని తొలగించి తల్లిప్రాణాలను కాపాడాల్సిన పరిస్థితులు ఉంటాయి. అయితే ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోజుల తరబడి స్కానింగ్ పరీక్షల కోసం ఎదురుచూసే ఓపిక లేక ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. గర్భిణుల అవసరాన్ని ఆసరాగా చేసుకుంటున్న కొన్ని స్కానింగ్ సెంటర్లు అడ్డగోలుగా వసూళ్లకు ఎగబడుతున్నాయి. ఒక్కో స్కానింగ్‌కు రూ.2వేల నుంచి రూ.3వేల వరకు వసూలు చేస్తున్నట్లు తెలుస్తుంది. అంటే ప్రైవేట్‌లో రూ.10వేల వరకు స్కానింగ్ పరీక్షల కోసమే చెల్లించాల్సి ఉంటుంది. అలాగే దీనికి తోడు వైద్యుని ఫీజు, మందుల కోసం అదనంగా చెల్లించాల్సి వస్తుంది. స్కానింగ్ పరీక్షలను స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోనే నిర్వహిస్తే అదనపు ఖర్చుభారం తగ్గుతుందంటున్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అదనంగా వైద్య సేవలు అందిస్తున్నాం

: డా.నరేందర్‌రాథోడ్, డీఎంహెచ్‌వో, ఆదిలాబాద్



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే గర్భిణుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని అదనంగా స్కానింగ్ పరీక్షలను నిర్వహిస్తున్నాం. ఒకటి, రెండు చోట్ల మాత్రమే స్కానింగ్ మిషన్లు పని చేయడం లేదు. అంతటా స్కానింగ్ మిషన్లతో ఎలాంటి ఇబ్బందులు లేవు. రేడియాలజిస్టు ఒకరు ఉండడమే ఇబ్బందికరంగా మారింది. అయిన అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గర్భిణులకు స్కానింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నాం. అలాగే రిమ్స్ ఆసుపత్రిలోనూ ఒకరే రేడియాలజిస్టు ఉండడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

నాలుగేళ్లుగా నిలిచిపోయిన సేవలు

జిల్లాలో 9 స్కానింగ్ సెంటర్లకు గాను మూడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నాలుగేళ్లుగా స్కానింగ్ పరీక్షలు పూర్తిగా నిలిచిపోయినట్లు తెలుస్తుంది. అందుబాటులో స్కానింగ్ మిషన్లు ఉన్న పరీక్షలు నిర్వహించే వైద్యులు లేకపోవడమే ప్రధాన సమస్యగా మారింది. ఇంద్రవెల్లి, ఇచ్చోడ, జైనథ్ మండ లాల్లో స్కానింగ్ మిషన్లు మూలనపడి ఉంటున్నాయి. చిన్నపాటి మరమ్మతులు చేపడితే అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందంటున్నారు. తక్షణమే మరో ఇద్దరు, ముగ్గురు రేడియాలజిస్టు వైద్యులను నియమిస్తే పూర్తిస్థాయిలో సేవలను అందించే వీలుంది. భీంపూర్, తలమడుగు, గుడిహత్నూర్, బోథ్, ఉట్నూర్, నార్నూర్ పీహెచ్‌సీలలో స్కానింగ్ మిషన్లు ఉన్నా.. నెలకోసారి స్కానింగ్ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు తెలుస్తుంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు రేడియాలజిస్టు వైద్యులు వస్తున్న సమాచారాన్ని ముందే ప్రకటించి.. అదేరోజు వందలాది మంది గర్భిణులకు స్కానింగ్ పరీక్షలు జరిగే విధంగా స్థానిక వైద్యులు చర్యలు తీసుకుంటున్నారు. ఏదైనా అస్వస్థత, అనారోగ్యానికి గురై ఆరోజు ఆసుపత్రికి వెళ్లకుంటే మళ్లీ నెల రోజుల పాటు ఎదురుచూడాల్సి వస్తుంది.

రిమ్స్‌లోనూ ఒకరే వైద్యుడు

జిల్లాకేంద్రంలోని రిమ్స్ సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిలోనూ స్కానింగ్ పరిస్థితులకు కొంత ఇబ్బందికర పరిస్థితులే ఎదురవుతున్నాయి. రిమ్స్‌లోను

(తరువాయి 6వ పేజీలో...)



● బోథ్‌లోని ప్రభుత్వ ఆసుపత్రి (ఇన్‌సెట్‌లో ఆసుపత్రిలో ఉన్న స్కానింగ్ మిషన్)

ఆసుపత్రిలో పరికరాలు ఉన్నా.. నెలకోసారి పరీక్షలు

బోథ్: నియోజకవర్గంలోని ఆయా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్నిరకాల సేవలు అందించేందుకు వివిధ రకాల పరికరాలు ఉన్న వాటిని వినియోగించే సిబ్బంది లేకపోవడంతో నెలకు ఒకటి, రెండు సార్లు మాత్రమే పరీక్షలు నిర్వహిస్తున్నారు. గర్భిణులకు పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాటు చేసిన స్కానింగ్ మెషిన్ ఏర్పాటు చేసిన అత్యవసర పరిస్థితులలో నిర్మల్, ఆదిలాబాద్ ఆసుపత్రికి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. మరోవైపు రిమ్స్ ఆసుపత్రి నుంచి స్కానింగ్ సంబంధించిన నిపుణులు నెలకు ఒకటి, రెండుసార్లు బతిమిలాడి పిలిపించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. తాలూకా కేంద్రంలో ఉన్న ఈ ఆసుపత్రిలో పరీక్షలు చేసుకునేందుకు బజార్‌హత్నూర్, నేరడిగొండ, బోథ్ మండలాల పరిధిలోని గర్భిణులు ముందస్తు సమాచారం తీసుకొని ఆస్పత్రికి వస్తున్నారు. కాగా, స్కానింగ్ మిషన్ నిపుణుడు లేకపోవడంతో ఆసుపత్రికి వచ్చే గర్భిణులకు సకాలంలో వైద్య పరీక్షలు జరగడం లేదు. నిపుణుడు వచ్చేముందు ఆయా మండలాల గర్భిణులకు ముందస్తు సమాచారం ఇస్తే పరీక్షల కోసం వస్తున్నారు. ఖాళీ పోస్టు వల్లనే ఇబ్బందులు తలెత్తుతున్నాయంటున్నారు.

7న ఇచ్చోడకు మందకృష్ణ మాదిగ రాక

ఇచ్చోడ, మార్చి 4(ఆంధ్రజ్యోతి): ఈనెల 7న మండల కేంద్రానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ రానున్నట్లు జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదిలాబాద్ జిల్లా డప్పుల ప్రదర్శన సదస్సుకు ఇచ్చోడకు ఈనెల 7వ తేదీన షార్ప్ గార్డెన్‌లో ఉదయం 11 గంటలకు మందకృష్ణ మాదిగ రాక జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఇందులో కాంబ్లె బాలాజీ, దుబ్బాక సుభాష్, సిరిసిల్ల భూమయ్య, మండల అధ్యక్షుడు చిట్టి రవి, మధుకర్, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలి

నేరడిగొండ, మార్చి 4(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలని హెచ్‌ఈవో పవార్ రవీందర్ అన్నారు. మంగళవారం మండలంలోని లఖంపూర్ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినిలకు వైద్య పరీక్షలు నిర్వహించి రక్త నమూనాలను సేకరించారు. అవసరమైన విద్యార్థినిలకు మందులను అందజేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థినులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు శారీరక శుభ్రతతోనే ఆరోగ్యంగా ఉంటారని, ఏదైనా సమస్యలు ఉంటే ఉపాధ్యాయులకు తెలపాలని సూచించారు. ఇందులో హెల్త్ సూపర్ వైజర్ సంతోష్, హెల్త్ అసిస్టెంట్లు సాయన్న, నర్సయ్య, ప్రధానోపాధ్యాయుడు అశోక్ రావు, జి ఎన్ఎం కావేరి, తదితరులు పాల్గొన్నారు.

గిర్జాయి ఆలయం వద్ద పూజలు

భీంపూర్, మార్చి 4(ఆంధ్రజ్యోతి): మండలంలోని గుంజల, గొల్ల గాడ్ నడుమ పెన్ గంగ ఒడ్డుపై ఉన్న గిర్జాయి (పార్వతి దేవి) ఆలయం వద్ద మంగళవారం మహారాష్ట్ర ఇవిరి, గొల్లగడ్, తాంసి(కే), గుంజల, గ్రామాలకు చెందిన భక్తులు ప్రత్యేక పూజలు చేసి జాతరను నిర్వహించారు. సోమవారం రాత్రి భజనలు, కీర్తనలు కార్యక్రమాలు చేశారు. అనంతరం అన్నదానం చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు కుమ్ర అయ్యూ, మడావి వినోద్, సీడం అశోక్, కాశీరం, జనార్ధన్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.



గుర్జాయి ఆలయం వద్ద ప్రవచనాలు వింటున్న భక్తులు

ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

● జిల్లా కలెక్టర్ రాజర్షి షా ● టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులకు దిశానిర్దేశం ● నేటి నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు



ఏర్పాట్లను పరిశీలిస్తున్న డీఐఈవో జాదవ్ గణేష్



మాట్లాడుతున్న కలెక్టర్ రాజర్షి షా



..ఎస్పీ గౌస్ ఆలం

ఆదిలాబాద్ రూరల్, మార్చి 4(ఆంధ్రజ్యోతి): ఈనెల 5వ తేదీ బుధవారం నుంచి ప్రారంభం కానున్న ఇంటర్ పరీక్షలకు సంబంధించి మంగళవారం సంబంధిత అధికారులతో కలెక్టర్ రాజర్షి షా టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 5 నుంచి 25 వరకు జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయ అన్నారు. ఇంటర్ పరీక్షలకు మొత్తం 18,880 మంది విద్యార్థులు హాజరు కానుండగా, 31 పరీక్షా కేంద్రాల్లో, ప్రథమ సంవత్సరం 9106, ద్వితీయ సంవత్సరం 9774 మొత్తం 18,880 విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. ఇందుకు 23 మంది చీఫ్ సూపరింటెండెంట్‌లు, 23 మంది ఆయా శాఖల అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్స్, సిట్టింగ్‌లను నియమించడం జరిగిందన్నారు. విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఆల్ ది బెస్ట్ తెలిపారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, సబ్ కలెక్టర్ యువరాజ్, డీఐఈవో గణేష్, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రణీత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

● పరీక్ష కేంద్రాల వద్ద 163 బీఎన్ఎస్ఎస్ అమలు : ఎస్పీ

ఆదిలాబాద్ రూరల్: ఈనెల 5నుంచి 25వరకు జిల్లావ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమవుతున్న సందర్భంగా పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 163 బీఎన్ఎస్ఎస్ సెక్షన్ అమల్లో ఉంటుందని ఎస్పీ గౌస్ ఆలం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష కేంద్రాల వెలుపల ప్రాంతాల్లో పోలీసు సిబ్బంది బందోబస్తులో ఉంటారని తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో జిరాక్స్ సెంటర్లను, ఇంటర్‌నెట్ సెంటర్లను మూసి ఉంచాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాలలోనికి సెల్‌ఫోన్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతి ఉండదని స్పష్టం చేశారు. జిల్లావ్యాప్తంగా 31 పరీక్ష కేంద్రాల్లో 18,880 మంది విద్యార్థులు పరీక్షలను రాస్తున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ పరీక్షలు నిర్వహిస్తారని ఎస్పీ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

● ఏర్పాట్లను పరిశీలించిన డీఐఈవో

ఆదిలాబాద్ రూరల్: బుధవారం నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ పరీక్షల కోసం అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేపడుతోంది. ఈ మేరకు జిల్లాకేంద్రంలోని కళాశాలలో ఏర్పాట్లను డీఐఈఓ జాదవ్ గణేష్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. పరీక్షలు జరిగే సమయంలో జిరాక్స్ సెంటర్లను మూసివేస్తామన్నారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. గంట ముందుగానే విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తామని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

● నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు : ఎస్సై

తాంసి: బుధవారం నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ పరీక్షల్లో పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించడం జరిగిందని ఎస్సై రాధిక తెలిపారు. ఎవరైనా ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రం వద్దకు ఎవరు వెళ్లవద్దని కోరారు. ఈ విషయాన్ని ప్రతీఒక్కరు గమనించి పరీక్షల ప్రశాంత నిర్వహణకు సహకరించాలని తెలిపారు. జీరాక్స్ సెంటర్లు గానీ, పరీక్ష కేంద్రం వైపు వాహనాలు కానీ తీసుకు వెళ్లవద్దని సూచించారు.

తలమడుగు: మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈనెల ఐదు నుంచి ప్రారంభ కానున్న ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశామని సిఎస్ పాపయ్య, డీవో నరేందర్‌లు తెలిపారు. పరీక్ష కేంద్రంలో మొదటి సంవత్సరం విద్యార్థులు 145, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 153 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని వివరించారు.



హెచ్‌ఎంలకు లాప్‌టాప్స్‌ను అందజేస్తున్న డీఈవో ప్రణీత

హెచ్‌ఎంలకు లాప్‌టాప్స్, ట్యాబ్స్ పంపిణీ

ఆదిలాబాద్ రూరల్, మార్చి 4(ఆంధ్రజ్యోతి): సమగ్ర శిక్ష ద్వారా మంజూరైన లాప్‌టాప్స్, ట్యాబ్స్‌ను డీఈవో ప్రణీత పాఠశాలల హెచ్‌ఎంలకు మంగళవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో పంపిణీ చేశారు. ఆదిలాబాద్‌లోని డైట్ కళాశాలలో మొత్తం 19 పాఠశాలలకు లాప్‌టాప్స్, 13 పాఠశాలలకు ట్యాబ్స్‌ను అందజేశారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్ సుజాత్ అలీ, సెక్టోరియల్ అధికారి నారాయణ, జిల్లా సైన్స్ అధికారి రఘు రమణ, అసిస్టెంట్ అధికారి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల పోస్టర్ల ఆవిష్కరణ

ఆదిలాబాద్ రూరల్, మార్చి 4(ఆంధ్రజ్యోతి): తెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు సంబంధించిన పోస్టర్లను జిల్లా అడిషనల్ జాయింట్ కలెక్టర్ శ్యామలాదేవి మంగళవారం జిల్ల కేంద్రంలోని గెజిటెడ్ అధికారుల కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న మహిళా దినోత్సవ వేడుకలకు జిల్లా నుంచి మహిళా అధికారులు ఉద్యోగులు పాల్గొనాలని కోరారు. ఆ తర్వాత టీఎస్‌జీవోల సంఘం మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు అరుణ మాట్లాడుతూ టీజీవో కేంద్ర సంఘం మహిళా విభాగం ఆధ్వర్యంలో ఈనెల 6 తేదీ నుంచి 8వ తేదీ వరకు హైదరాబాద్‌లోని ప్రభుత్వ వ్యాయామ ఉపాధ్యాయ కళాశాల, దోమలగూడలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకలకు రాష్ట్ర మహిళా మంత్రులు కొండా సురేఖ, సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని తెలిపారు. జిల్లా నుంచి అధిక సంఖ్యలో మహిళా ఉద్యోగులు, అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు శివకుమార్, సంయుక్త కార్యదర్శులు అనిల్ నరేష్, వినూత్న, నవీన్ పాల్గొన్నారు.

రంజాన్ వేళలు

బుధవారం	గురువారం
ఇఫ్తార్	సహర్
సా.6.30	ఉ.5.09



ఉపవాస దీక్షల వల్ల మనోవాంఛలకు తెరపడుతుంది. ఐహిక భోగ భాగ్యాల వృథా కోరికలు తగ్గుతూ.. పరలోక భీతిభావం పెరుగుతుంది ఉపవాసస్థితిలో పేదల పట్ల సానుభూతి.. వారి ఆకలిదప్పికలు గుర్తుకు తెస్తాయి.

గిరిజన ఆదర్శ క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలు : పీవో

ఉట్నూర్, మార్చి 4(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న మూడు గిరిజన ఆదర్శ క్రీడ పాఠశాలల్లోని ఐదు, ఆరు తరగతుల్లో ప్రవేశం కోసం 2025- 26 విద్యా సంవత్సరానికి నోటిఫికేషన్ షెడ్యూల్ విడుదల చేస్తున్నామని ఐటీడీఏ పీవో ఖుష్బుగుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. ఉట్నూర్, బజార్‌హత్నూర్ మండలంలోని జాతర్ల ఆదర్శ క్రీడ పాఠశాలల్లో బాలురకు, ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ఆదర్శ క్రీడ పాఠశాలలో బాలికలకు ప్రవేశాలు కల్పిస్తామన్నారు. ప్రతీ పాఠశాలలో ఐదవ తరగతిలో ఉన్న 40 సీట్లు, ఆరవ తరగతిలో మిగిలిన సీట్లకు ప్రవేశాలకు ఎంపిక పోటీలు నిర్వహిస్తామన్నారు. 4, 5వ తరగతులు చదువుతూ 2016 తర్వాత జన్మించిన వారు ఐదవ తరగతిలో, 2015లో జన్మించిన వారికి ఆరవ తరగతిలో ప్రవేశాలు ఉంటాయన్నారు. అన్ని యజమాన్య పాఠశాలల్లో పని చదువుతున్న గిరిజన విద్యార్థులు మాత్రమే ఎంపిక పోటీలకు హాజరు కావాలన్నారు. 9 శారీర ధారుడ్య పరీక్షలలో ప్రతిభ చూపించిన వారికి మాత్రమే అకాశం ఉంటుందన్నారు. ఈనెల 6న ఉట్నూర్‌లోని కొమురం భీం ప్రాంగణంలో ఆదిలాబాద్ జిల్లాలోని బాలబాలికలకు, అదే రోజు ఆసిఫాబాద్ ఆదర్శ క్రీడ పాఠశాల మైదానంలో ఎంపిక పోటీలు నిర్వహిస్తామన్నారు. 7న నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో నిర్మల్ జిల్లా బాలబాలికలకు, అదే రోజు మంచిర్యాలలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల ఆవరణలో జిల్లాలోని బాలబాలికలకు జిల్లా స్థాయి క్రీడా పోటీలు ఉంటాయని తెలిపారు. 10న ఉట్నూర్‌లోని కొమురం గ్రామంలో ఉమ్మడి జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించి 12న ఉమ్మడి జిల్లాలోని బాలికలకు ఆసిఫాబాద్ క్రీడ పాఠశాల ఆవరణలో ఎంపిక పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ నెల 19న హైదరాబాద్‌లోని వాటర్ స్పోర్ట్స్ అకాడమిలో ప్రవేశాల కోసం తుది ఎంపిక పోటీలు సికింద్రాబాద్‌లోని జింకానా మైదానంలో జరుగుతాయన్నారు. ఉమ్మడి జిల్లా స్థాయి క్రీడా పోటీలకు విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరు అయ్యేలా డీడీలు, డీటీడీవోలు, ఏటీడీవోలు, ఏసీఎంవోలు, క్రీడా ఉపాధ్యాయులు కృషి చేయాలని పేర్కొన్నారు.

కార్మిక శాఖ కార్యాలయం ఎదుట కార్మికుల ధర్నా

ఆదిలాబాద్ రూరల్, మార్చి 4(ఆంధ్రజ్యోతి): భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి ఉద్దేశించిన పథకాలను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వొద్దని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ డిమాండ్ చేశారు. జిల్లాకేంద్రంలో ఆయన మంగళవారం మాట్లాడుతూ ప్రభుత్వమే నేరుగా సంక్షేమ బోర్డు ద్వారా ఆ పథకాలను అమలు చేయాలని కోరారు. భవన నిర్మాణ, ఇతర కార్మికుల సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆదిలాబాద్ కార్మిక శాఖ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.